TIMES OF VARTHA (17-09-2025)M_times of varha main (13-2).qxd 9/17/2025 6:36 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ బుధవారం, 17 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 50 పేజీలు 08 వెల : 6/-



## నేటి అర్ధరాత్రి నుంచే ఆరోగ్యశ్రీ నిలిపివేత




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
తెలంగాణలోని పేదలకు ఇది ఒక చేదువార్త. ఎంతోమందికి సంజీవనిగా ఉన్న ఆరోగ్యశ్రీ సేవలు నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో నిలిచిపోనున్నాయి. నేటి (మంగళవారం) అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ కింద వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోవడంతోనే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేశ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. గత ఏడాది కాలంగా ఆరోగ్యశ్రీకి, 18 నెలలుగా ఈహెచ్ఎస్‌కు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. పేరుకుపోయిన బకాయిల వల్ల ఆస్పత్రుల నిర్వహణ తీవ్ర భారంగా మారిందని, ఈ పరిస్థితుల్లో సేవలను కొనసాగించలేమని ఆయన వివరించారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల లెక్కల ప్రకారం, ప్రభుత్వ బకాయిలు సుమారు రూ.1,200 కోట్ల నుంచి రూ.1,400 కోట్ల వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్టు సోమవారం నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.100 కోట్లు విడుదల చేసింది. అయితే, ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని, బకాయిలతో పోలిస్తే ఇది చాలా తక్కువని ఆస్పత్రుల యాజమాన్యాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. అందుకే ముందుగా ప్రకటించినట్లే సేవలు నిలిపివేయాలన్న నిర్ణయానికే కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పాయి. వాస్తవానికి సెప్టెంబర్ 1 నుంచే సేవలు నిలిపివేస్తామని గత నెల 21న ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వానికి లేఖ రాశాయి. దీంతో ఆగస్టు 30న ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. ఒకటి రెండు రోజుల్లో కొంత మొత్తాన్ని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ఆస్పత్రులు తమ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేశాయి. అయితే, 15 రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఇక సేవలు నిలిపివేయక తప్పడం లేదని ఆస్పత్రులు అంటున్నాయి. మరోవైపు ఆరోగ్యశ్రీ ట్రస్టు వర్గాలు మాత్రం బకాయిల విషయంలో భిన్నమైన లెక్కలు చెబుతున్నాయి. ప్రైవేటు ఆస్పత్రులకు రూ.530 కోట్లు, ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.550 కోట్లు కలిపి మొత్తం రూ.1,100 కోట్లు చెల్లించాల్సి ఉందని పేర్కొంటున్నాయి.

## మెట్రో రైల్ఎండీగా సర్ఫరాజ్

### నలుగురు ఐఏఎస్‌లకు స్థానచలనం



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితోపాటు పలువురు ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఎన్వీఎస్ రెడ్డిని అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగ ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## కొత్త డిస్కంకు గ్రీన్ సిగ్నల్

### మంత్రివర్గ ఆమోదం తర్వాత అమల్లోకి..

**ఆస్తులు, సిబ్బంది విభజన పీపీఏలు, నిధులు, బకాయిలపై స్పష్టత**

**ఇంధనశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్రంలో మరో నూతన విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. మంగళవారం ఇంధనశాఖపై సమీక్ష సందర్భంగా అధికారులు కొత్త డిస్కం ప్రతిపాదనల్ని సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టీజీఎస్పీడీసీఎల్, టీజీఎన్పీడీసీఎల్ సంస్థలు ఉన్నాయి. కొత్త డిస్కం ఏర్పాటుతో వీటి సంఖ్య మూడుకు చేరనుంది. అధికారుల ప్రాథమిక ప్రణాళికల ప్రకారం వ్యవసాయం, మేజర్, మైనర్ లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వినియోగాన్ని కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. మూడవ డిస్కంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) కేటాయింపులు, ఆస్తులు, బకాయిలు, ఉద్యోగులు, సిబ్బంది విభజన, తదితర అంశాలను సీఎంకు వివరించారు. దీనిపై ఆయన పలు సూచనలు చేశారు. మంత్రివర్గ ఆమోదం తర్వాత కొత్త డిస్కం ఏర్పాటుపై ముందుకు వెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పుడు ఇచ్చిన ప్రణాళికలపై మరోసారి పునరాలోచన చేసి, మరింత సమర్థవంతమైన ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. ఆ తుది ప్రణాళికపై చర్చించాకే మంత్రివర్గ ఆమోదానికి వెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని, విద్యుత్ కేటాయింపులు జరపాలని సూచించారు. సమీక్షలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, టీజీ జెన్‌కో సీఎమ్‌డీ హరీశ్, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డి, టీజీ రెడ్కో చైర్మెన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు, ఇతర కేబుల్స్ అండర్‌గ్రౌండ్‌లోనే సమీక్ష సందర్భంగా విద్యుత్ అధికారులు గ్రేటర్ హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ విధానంపై ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీనికి సంబంధించిన డీపీఆర్ తయారీ పైనా చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ కేబులింగ్‌తో పాటు కోర్ అర్బన్ రీజియన్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్లను అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా లోడ్ రీప్లేస్‌మెంట్ చర్యలు చేపట్టాలని చెప్పారు. సబ్ స్టేషన్ కెపాసిటీ కంటే ఒక్క కనెక్షన్ కూడా ఎక్కువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడ అవసర మైతే అక్కడ సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచుకోవాలనీ, దీనికోసం ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని చెప్పారు. విద్యుత్ కేబుల్స్‌తో పాటే ఇతర కేబుల్స్ కూడా అండర్ గ్రౌండ్ కేబులింగ్ వ్యవస్థను ఉపయోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీనికోసం బెంగుళూరు పాటు ఇతర రాష్ట్రాల్లోని అండర్ గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టులను అధ్యయనం చేయాలని చెప్పారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అండర్‌గ్రౌండ్ కేబులింగ్ ప్రాజెక్టు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

### ప్రభుత్వ సలహాదారుడిగా

## ఎన్వీఎస్ రెడ్డి నియామకం



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
మెట్రో ఎండీగా సుదీర్ఘకాలం పనిచేసిన ఎన్వీఎస్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించారు. ఆయన స్థానంలో హెచ్ఎండీఏ కమిషనర్‌గా పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్వీఎస్ రెడ్డి అర్బన్ ట్రాన్స్ పోర్ట్ సలహాదారుడిగా రెండు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. ఎన్వీఎస్ రెడ్డి మెట్రో ఎండీగా సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ఆయన ఎండీగా పదవీ కాలం ఈనెలాఖరుతో ముగియనుంది.

## అధికారులతో తొలగించమంటూరా..?



మీరే తొలగించుకుంటారా?

8లో..

## విద్యుత్ శాఖ ఏడీఈ ఇంట్లో ఏసీబీ సోదాలు

### భారీగా ఆస్తులను గుర్తించిన అధికారులు



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. మణికొండలోని నివాసంతోపాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధుల ఇండ్లలోనూ సోదాలు చేస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలు కొనసాగాయి. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయటపడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిశాక మరిన్ని వివరాలు వెల్లడిస్తాం ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

**పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో మరణించిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం,

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
17-09-2025
2

## పీజేఆర్ నగర్, ఎల్లమ్మబండ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

### కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తాం...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎల్లమ్మబండ,పీజేఆర్ నగర్ కాలనీలలో డ్రైనేజీ పారిశుద్యనికి సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.కాలనీ లోని డ్రైనేజ్ లైన్స్ కు సంబంధించి అవసమైన బడ్జెట్ ను ఎస్టిమషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆదేశించారు. కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని,చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని,తడిచెత్తా, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని,రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు.జి.ఎచ్.ఎం.సి సిబ్బంది,కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య,ఎంటమాలజి,వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో జి.రవి,సిహెచ్ భాస్కర్,గుడ్ల శ్రీనివాస్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, చంద్రయ్య,కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## మాధవరం సుదర్శన్ రావు 5వ వర్ధంతి

### సుదర్శన్ రావు చేసిన త్యాగాలను ఈ తరం ఎప్పటికీ మరువదు...

### వేడుకలలో పాల్గొన్న రాజేశ్వర్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తెలంగాణ ఉద్యమకారుడు, కూకట్‌పల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ కీ.శే. మాధవరం సుదర్శన్ రావు 5వ వర్ధంతి సందర్భంగా మూసాపేట్‌లోని గూడ్స్‌షెడ్ రోడ్‌లో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై, సుదర్శన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని హమాలి సంఘం నాయకులకు, కార్యకర్తలకు స్వయంగా వడ్డించారు.అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ "సుదర్శన్ రావు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన చేసిన త్యాగాలను ఈ తరం ఎప్పటికీ మరువదు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆరాటపడిన ప్రతి కార్యకర్తకు ఆయన స్ఫూర్తి ప్రదాత. సుదర్శన్ రావు ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాధవరం అభిలాష్ రావు, కపిల్ రాజ్, రఘునందన్ నేత, అనిల్ ముదిరాజ్, కళ్లేపల్లి లక్ష్మణ్, రామ్మోహన్ రావు, దుర్గ ప్రసాద్ రావు, ప్రశాంత్ రావు, స్థానిక హమాలి సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## 45 లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ పై అంతస్తు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతే నగర్ డివిజన్ పరిధిలోని పిట్టల బస్తీలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో 45 లక్షల రూపాయల నిధులతో పిట్టల బస్తీ వాసుల కోరిక మేరకు స్థానికులతో కలిసి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిట్టల బస్సులో ఎస్టీ నిధుల కింద 90 లక్షల రూపాయలతో పిట్టల బస్తీ వారి కోసం స్మశాన వాటికను,రోడ్లను అదేవిధంగా కమ్యూనిటీ హాల్ పై అంతస్తు నిర్మించుట కొరకు భూమి పూజ చేయడం జరిగింది అనంతరం గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న యువత కొరకు జిమ్ ను కూడా అతి త్వరలో పిట్టల బస్తీ యువత కొరకు అందుబాటులోకి తీసుకొస్తామని వారి కి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పిట్టల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి, జైపాల్, జయమ్మ, బబ్లు, గణేష్, సుధాకర్, కంచి బిక్షపతి, గంగరాజు, కుక్కల రాము, బాగయ్య, రామ గౌడ్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మంగళవారం చింతకాని మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులను పరామర్శించారు. జగన్నాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆలస్యం నాగయ్యను, నరసింహాపురం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ లోయ మల్లికార్జునరావును, నేరడలో చింతకాని పీఎస్సీ డైరెక్టర్ నన్నక కోటయ్యను, కోమట్లగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ వేముల నర్సయ్యను కమల్‌రాజు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్, మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, మాజీ ఎంపీపీ రత్నాకర్, మండల యువజన నాయకుడు పిన్నెల్లి శీను, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కన్నబోయిన కుటుంబరావు, మాజీ సర్పంచ్‌లు సురేష్, కొండలు, సిలార్, వేముల నరసయ్య, మాజీ ఎంపీటీసీ భగవాన్, సీనియర్ నాయకుడు వంకాయలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు శీను, ఉపేంద్ర, సీతారాం రెడ్డి, వెంకట శీను, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భాగమయ్యారు.

## మేధా స్కూల్‌లో ఆల్ప్రా జోలం తయారీ

### మొద్దు నిద్రలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు.

### సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కూకట్పల్లి నియోజకవర్గం లోని బాలనగర్ మండలం ఓల్డ్ బోయిన్పల్లి లోని మేధా స్కూల్ లోనే ఆల్ప్రా జోలం మత్తు పదార్థం తయారు చేయడం, దానిని నిరసిస్తూ సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని ఆయన మాట్లాడుతూ స్కూల్లో మత్తు పదార్థాలు తయారు చేయడం, చాలా బాధాకరమని విద్యాబుద్ధులు నేర్పాల్సిన పాఠశాలలో, మత్తు పదార్థాలు తయారు చేస్తూ మత్తు పదార్థాలకు నిలయంగా మారిన ప్రవేట్ స్కూల్ యాజ మాన్యాలను చూస్తుంటే ఈ సమాజం ఎటువైపు పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధా స్కూల్ యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని, స్కూల్లో చదువుతున్న విద్యార్థులు 63 మంది ని ఆ పిల్లల తల్లిదండ్రులు ఎంచుకున్న ప్రైవేటు స్కూళ్లలో ఈ సంవత్సరం నష్ట పోకుండా చదివించే పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది, స్కూల్ యాజమాన్యం దే పూర్తి బాధ్యత అని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా తేటతెల్ల మైతుందని అన్నారు. కమర్షియల్ పనులు జరుగుతున్న బిల్డింగ్ లో స్కూలు నడిపించుకోవాలని పర్మిషన్ ఇవ్వడం దేనికి సంకేతం అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా 63 మంది పిల్లల తల్లిదండ్రులు మనోవేదన గురువు అవడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని పర్మిషన్ ఇచ్చే ముందు అన్ని విధాల సౌకర్యవంతమైన స్థలాల్లో మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలకు పరిమితం అవుతూ గంజాయి, రహిత డ్రగ్ రహిత రాష్ట్రంగా చేస్తామనడం కాదు, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా సీరియస్ గా గ్రేటర్ హైదరాబాద్ ని జల్లెడ పట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కల్తీలకి అడ్డాగా మారిపోయిందని రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి సీరియస్ గా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా కృషి చేయాలని అన్నారు. ఇలాంటివి పునారావతం కాకుండా చర్యలు తీసుకోవాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.శంకర్,మండల కమిటీ సభ్యులు వెంకట్ నర్సయ్య, శ్రీధర్, జగన్,వెంకట్, ధర్మారావు, రాము, ప్రభాకర్ రెడ్డి,నర్సింగ్, నాగభూషన్, తదితరులు పాల్గొన్నారు..

## 22న జరిగే ఛలో ఎస్‌పిడి ఆఫీస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు వేతనాల పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, పని భారం తగ్గింపుకై ఈనెల 22న ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో "ఛలో ఎస్పీడీ ఆఫీస్" కార్యక్రమం కరపత్రాలను మాక్లూర్, నవీపేట్ (మోకన్ పల్లి), నందిపేట్ కేజీబీవీల వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లకు కనీస వేతనాలు కూడా అమలు కావడం లేదన్నారు. పని భారం విపరీతంగా పెరిగిందన్నారు.రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపులు లేవన్నారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే,సిబ్బంది సంఖ్య తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన,కొత్తగా మంజూరైన కేజీబీవీలకు తగిన సిబ్బందిని డ్యూటీ చార్ట్, వీక్లీ ఆఫ్ సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకవైపు ధరలు పెరుగుతుంటే, వేతనాలు పెరగక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.పని భారం విపరీతంగా పెరిగి కేజీబీవీ వర్కర్లు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.ఇప్పటికైనా నాన్ టీచింగ్ వర్కర్లకు వేతనాలు రూ.26 వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని, ఖాళీ పోస్టులను, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాన్ టీచింగ్, వర్కర్లకు నైట్ డ్యూటీ లను రద్దు చేయాలని, హెల్త్ ఇన్సూరెన్స్ ని అమలు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యుటీని చెల్లించాలన్నారు. అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఇప్పటికీ నిలబెట్టు కోలేదన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరం కోసం ఈనెల 22న హైదరాబాదు లోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్పీడీ) ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కేజీబీవీ నాయకులు సిబ్బంది, ఈశ్వరి, హారిక, మోతి, రోజా, త్రివేణి, అన్నపూర్ణ, రమ, శారద, సువర్ణ, ఉమా, పద్మ, అనిత, లక్ష్మి, సునీత, గౌతమి, సునంద తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలి

కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటవెంటనే అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన సాలూర తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి మండలంలో భూభారతి అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి,నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ వై. వి. శశిధర్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ కోసం ముందస్తుగానే అవసరమైన జాబితాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎస్.ఐ.ఆర్ ను పకడ్బందీగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## చీటింగ్ చేసిన కారుణ్య హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




హైదరాబాదుకు చెందిన ఎన్ఎస్ఆర్ ఇంపల్స్ కార్పొరేట్ స్కూల్ పేరుతో కారుణ్య హైస్కూల్లో కొందరి అధికార పార్టీ వ్యక్తుల అండతో విచ్చలవిడిగా అడ్మిషన్లు చేపట్టారని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కారుణ్య హైస్కూల్ ఆగడాలకు వ్యతిరేకంగా స్కూల్ ముందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రభుత్వ అనుమతి పొందిన స్కూల్ పేరుతోనే అడ్మిషన్స్ చేయాలి కానీ వాటికి విరుద్ధంగా అడ్మిషన్స్ తీసుకున్నారని, కారుణ్య స్కూల్ ఆవరణలో మరియు బస్సులకు బుక్స్ యూనిఫామ్స్ కి హైదరాబాద్ కు చెందిన స్కూలు పేర్లు, బోర్డ్స్ పెట్టారని,అనుమతి లేని హైదరాబాద్ కార్పొరేట్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు చేసి ఫీజుల దోపిడికి పాల్పడ్డారని, అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, పుస్తకాలు, యూనిఫామ్ రకరకాల పేర్లతో విద్యార్థులను దోపిడీ చేస్తున్నారని, అర్హత లేని టీచర్స్ తో పాఠాలు చెప్పిస్తున్నారని ఆరోపించారు.కానీ సౌకర్యాలు లేకుండా నడుపుతున్నారని, ప్లే గ్రౌండ్, ఫైర్ లేవని అన్నారు.సంబంధిత విద్యాశాఖ అధికారులు కూడా వీరికి వత్తాసు పలుకుతున్నారని, వెంటనే స్కూల్ యాజమాన్యం పై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు నికిల్, సాయికిరణ్, ప్రసాద్, వంశీ, రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడిలో గల వెల్ నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 100 హెల్మెట్లను నిజామబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతుల మీదుగా వెల్ నెస్ హాస్పిటల్ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి, వాహనదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి తమ వాహనాలను నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురి అయినప్పుడు ముఖ్యంగా హెల్మెట్ లేనందున తలకు బలమైన గాయాలై చనిపోతున్నారని, అందువలన ద్విచక్ర వాహన దారులు అనుకొని ప్రమాదానికి గురైనప్పుడు తమ ప్రాణాలను రక్షించుకోవడానికి, వారి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించిన తర్వాతనే ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్ నెస్ హాస్పిటల్ యాజమాన్యం తాళ్ల సుమన్ గౌడ్, బొదు అశోక్, వెల్నెస్ హాస్పిటల్స్ యజమాలతో పాటు ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్ఐ వినోద్, ఎస్ఐ వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
17-09-2025


# ప్రజల భద్రతకే 'మై ఆటో ఈజ్ సేఫ్'

### సూర్యాపేటలో ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సు

### జిల్లా ఎస్పీ నరసింహ

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)

ప్రజల రక్షణ, మహిళలు-విద్యార్థినులు-వృద్ధుల భద్రతకై 'మై ఆటో ఈజ్ సేఫ్" పేరుతో సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి ఆటోలో క్యూఆర్ కోడ్‌తో కూడిన రక్షణ స్టిక్కర్‌ను తప్పనిసరిగా అంటించాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు.

### ఆటో డ్రైవర్లకు ఉచిత లైసెన్సులు

ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని 400 మంది ఆటోవాలాలకు ఆర్టీఏ, పోలీస్ శాఖ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందజేసిందని ఎస్పీ వెల్లడించారు. డ్రైవర్లు బాధ్యతతో ఉండి, ప్రతి ఒక్కరూ చెల్లుబాటు అయ్యే లైసెన్స్‌తోనే వాహనాలు నడపాలని సూచించారు.



### క్యూఆర్ కోడ్‌తో భద్రత

ఆటోల్లో ప్రయాణించే వారు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కితే సమాచారం వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులు, పోలీసులకు చేరుతుందని ఎస్పీ వివరించారు. దీని వల్ల మహిళలు, విద్యార్థినులు, బాలికలు, వృద్ధులు మరింత రక్షణలో ఉంటారని చెప్పారు. ప్రతిరోజు ఎంతోమంది ప్రజలను కలుసుకునే ఆటోవాలాలు అనుమానాస్పద వ్యక్తులు, గంజాయి రవాణా చేసే వారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ 'మీరు దేశ భవిష్యత్తు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి. సైబర్ వారియర్స్, డ్రగ్స్ నిర్మూలన అంబాసిడర్లుగా సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని ఎస్పీ నరసింహ ఐపీఎస్ పిలుపునిచ్చారు. సైబర్ మోసగాళ్లకు బలికావద్దని, డిజిటల్ అరెస్ట్ అనే మాయలో పడొద్దని హెచ్చరించారు.కార్యక్రమంలో రవి మహల్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ఎస్పీ నరసింహ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సూర్యాపేట సబ్‌డివిజన్ డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇన్చార్జి ఆర్టీఓ రాజేందర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్సై సాయిరాం, మై ఆటో ఈజ్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, పోలీసులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముట్టడి.. వినతిపత్రం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్




మాక్లూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని వికలాంగుల హక్కుల పోరాట సమితి, ఎంఆర్పీఎస్ నాయకులు ముట్టడి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగుల పెన్షన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకి పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. పద్మశ్రీ మండకృష్ణ మాదిగ పిలుపు మేరకు జరిగిన ఈ ముట్టడిలో కొద్దిసేపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తదనంతరం తహసీల్దార్ శంకర్‌కి వినతిపత్రం అందజేశారు. వికలాంగులకు రూ.6 వేల పెన్షన్, వృద్ధులు, వితంతువులు, గీతకార్మికులు, బీడీ కార్మికులకు రూ.4 వేల చొప్పున మంజూరు చేయాలని కోరారు. అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న పెన్షన్‌దారులకు వెంటనే రూ.4 వేల చెల్లింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి మాట్లాడుతూ.. "ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించకపోతే, మండకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తాం" అని హెచ్చరించారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, చేయూత పెన్షన్‌దారుల హక్కుల సమితి నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే'

### తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలి

### పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాజేశ్వర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు విద్రోహ దినమే అని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్‌లి అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఖిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1948 సెప్టెంబర్ 17 విద్రోహ దినం సదస్సును పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాటి నిజాంనిరంకుశ పాలనకు కాశీంరజ్వీ ఆగడాలకు అకృత్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు నాయకులు పోరాటం చేశారని, దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిలు, జమీందారులు దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలకు భూములు దక్కాలని, తెలంగాణ సాయిధ పోరాటం నిర్వహించి లక్షల ఎకరాలను ప్రజలకు పంచారని, స్వతంత్రం వచ్చాక తెలంగాణకు వచ్చిన పటేల్ సైన్యాలు వేల మంది కమ్యూనిస్టు నాయకులను కార్యకర్తలను ఊచకోత కోసి చంపేశారని, తెలంగాణ ఆడబిడ్డలను బట్టలు విప్పి బతుకమ్మ లాడించిన నీచ చరిత్ర సర్దార్ వల్లభాయ్ పటేల్ కి దక్కుతుందన్నారు. కావున తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని అన్నారు. నేడు విద్యారంగా సమస్యల పైన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నగర నాయకులు నిఖిల్, సాయికిరణ్, వంశీ, ప్రసాద్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా పని చేస్తేనే మంచి ఫలితాలు

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవికుమార్

### కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమీక్షా సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ లు బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఇప్పటి నుంచే ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా విద్యా బోధనపై దృష్టి సారించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ వినయ్ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది. జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమల పూడి రవికుమార్ మాట్లాడుతూ ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష నిర్వహించారు. అలాగే 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి అన్నారు. ప్రతి కళాశాలలో వారము వారీగా స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని అన్నారు. ఆ తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇంకా విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని, ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి తమ సిద్ధంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా..?

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కార్మికుల సమస్యలను పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా..? అని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిఐటియు ఆధ్వర్యంలో నిన్న జరిగిన అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చెయ్యనీయకుండా పోలీసులు దిష్టిబొమ్మను లాక్కోవడానికి ప్రయత్నించారు. సిఐటియు నాయకులకు వారికి తోపులాట జరిగింది. సగం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్వాడి సమస్యలను చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ పి పి సి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఇంటి వద్ద సమస్యలను చెప్పుకోవడానికి వెళ్దామని అనుకుంటే అర్ధరాత్రి నుంచి మహిళలు అని చూడకుండా అరెస్టులు చేసి మండలాలలో పోలీస్టేషన్లో నిర్బంధించారన్నారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేస్తాం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే అంగన్వాడీలకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పారని, ఎన్నికల హామీని ఇప్పటివరకు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు కొద్దిరోజులుగా ప్రీ ప్రైమరీ పాఠశాలలను అంగన్వాడిలకు అప్పగించాలని పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదన్నారు. మహిళా ఉద్యోగులు తమ గోడు వెల్లబోసుకున్నా పెడచెవిన పెడుతుందన్నారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ ఇంగ్లీష్ మీడియం విద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలన్నారు. విద్యా బోధనా బాధ్యతను అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదని, ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయన్నారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలలో కీలకపాత్ర పోషిస్తున్న ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కావలసింది విద్య ఒకటే కాదని విద్య కంటే పౌష్టికాహారం అత్యంత ముఖ్యమైందన్నారు. 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయంతో శారీరక, మానసిక ఎదుగుదల అభివృద్ధి జరగకపోతే జీవితాంతం అంగవైకల్యంతో పిల్లలు బాధపడవలసి వస్తుందన్నారు. ప్రభుత్వాలు తీసుకుంటూన నిర్ణయంతో భావితరాల అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నయన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ టీచర్లకు బోధించే బాధ్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కటారి రాములు, అబ్దుల్ ముజీబ్, కృష్ణ, విట్టల్, మల్లేష్, శంకర్, ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ అలీ, మొహమ్మద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

### ఇంచార్జి మాధవరం కాంతారావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ 115 డివిజన్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు, నిర్వహించబోయే సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కూకట్ పల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జీ మాధవరం కాంతారావు పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ భాజపా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటైన సన్నాహక సమావేశంలో కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షం రోజుల పాటు టి-బిజెపి హైకమాండ్ ఇచ్చిన వివిధ సేవా కార్యక్రమాలను డివిజన్ వారిగా విజయవంతంగా నిర్వహించాలని.. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగుర వేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ, జన్మదినాన్ని పురస్కరించుకొని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు 15 రోజుల పాటు బిజెపి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించనున్న "సేవాపక్షం"లో భాగంగా డివిజన్ వారిగా



మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ చేపట్టడం, రక్తదానం, సెప్టెంబర్ 21న నెక్లెస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి నమో యువ రన్ 3కే మారథాన్ మాదకద్రవ్య రహిత దేశంగా మార్చాలన్న సంకల్పంతో 3 కే రన్ ఏర్పాటు చేయడమైనది. అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలను కూడా జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘురాం, భగవంత్ రెడ్డి, రాము, గోపి, వెంకటరమణ, శేఖర్ , రమణమూర్తి, జగదీష్, సీతారాం, సూరి బాబు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

## గ్రీన్ హిల్స్ రోడ్డు మీద ఫుట్ ఓవర్ బ్రిడ్జి కొరకు ఎమ్మెల్యే కృష్ణా రావు కు వినతి...

### సానుకూలంగా స్పందించిన కృష్ణా రావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం గ్రీన్ హిల్స్ రోడ్డులో గల బహుల అంతస్తుల సముదాయలైన రెయిన్ బొ విస్టాస్ రాక్ గార్డెన్, మెరినా స్కై, రేయిన్బో విస్టా పేస్ 1 సంఘాలు సంయుక్తంగా శాసనసభ్యులు మాదవరం కృష్ణారావుని కలిసి తమ ప్రదానసమస్య గ్రీన్ హిల్స్ రోడ్డు మీద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుచేయించ వలసినదిగా కోరడం జరిగినది. దాదాపు 15 వేల మంది నివసిస్తున్న ఈ సముదాయాల నుండి ఇందులో ఉపాదికోసం రోజు వచ్చే 3వేల పైచిలుకు మహిళలు నిత్యం వేల సంఖ్య లో రోడ్డు కు అటువైపు వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. రానున్న కాలంలో కొత్తగా రాబోయే సముదాయల ద్వారా వేల సంఖ్యలో నివాసాలు రాభోతున్న తరుణంలో పాదచారుల కు ప్రదాన సమస్య కు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుచేయించి రంగదాముని మార్గం నుండి మాధాపూర్ కు ఫ్లై ఓవర్ నిర్మాణానికి కూడా ప్రయత్నంచేసి శాశ్వత పరిష్కారం చూపమని బండి.మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మూడు సముదాయాల సంఘాల సభ్యులు టి.సత్యనారాయణరెడ్డి, ఓంకార్ రెడ్డి, రామారావు, రామ్ తిలక్, సుమంత్ కుమార్ లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సానుకూలంగా స్పందించి తక్షణం సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తాను అని తెలియజేశారు...

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

### సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డికి 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ నాయకుల వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డికి 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో గల ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డిని 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు ఆయన చాంబర్ లో కలిసి కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా, ఇటీవల రాష్ట్ర హై కోర్టు 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, దీనిని 3 నెలలో అమలు చేయాలని స్పష్టంగా తీర్పు ఇచ్చింది. కావున తీర్పును వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. దీనికి అజిత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పాత పెన్షన్ అమలు అయ్యేలా చూస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, 2003 ఉద్యోగ ఉపాధ్యాయ పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్, రాష్ట్ర కోశాధికారి గుంటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు కనకపురం రవింధర్, సురేందర్, వై. రవింధర్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
17-09-2025


# యూరియా కోసం రైతుల తిప్పలు

**తుంగతుర్తి మండలంలో బారులు తీరిన రైతాంగం**

**440 బస్తాలు.. 3 వేల మంది రైతులు!**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





పంటలకు ప్రాణాధారం అయిన యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఎరువుల దుకాణం వద్ద 440 బస్తాల యూరియా మాత్రమే రాగా.. దానికోసం 3 వేల మంది రైతులు బారులు తీరారు.

### రాత్రంతా పడిగాపులు

యూరియా కోసం రైతులు సోమవారం నుంచే సొసైటీ వద్దకు చేరుకున్నారు. కొందరు రైతులు అన్నం తెచ్చుకుని అక్కడే తిని.. రాత్రంతా బయటే నిద్రించి తెల్లవారుజామున క్యూ లైన్‌లో నిలబడ్డారు.

### టోకెన్లపై గందరగోళం

మొదట కొంతమందికి టోకెన్లు ఇచ్చిన అధికారులు.. ఒక్కసారిగా రైతులు దూసుకెళ్లడంతో ప్రక్రియ ఆపేశారు. దీంతో ముందున్నవారు వెనక్కి.. వెనుకున్నవారు ముందుకు రావడంతో గందరగోళం నెలకొంది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు నానా ఇబ్బందులు పడ్డారు.

### మహిళలు.. వృద్ధులు.. వికలాంగ రైతులు

ఎరువుల కోసం మహిళా రైతులు, వృద్ధులు, వికలాంగులు రావడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ.. పది ఎకరాలు నాటు పెడితే రెండు బస్తాల యూరియా ఇస్తే వ్యవసాయం ఎలా సాగుతుంది?, యూరియా వేసే అదనుపోతే దిగుబడి తగ్గిపోతుంది.' మేము అన్నం కూడా తినలేక క్యూ లైన్‌లో నిలబడుతున్నాం అంటూ వాపోయారు. మండలంలో 20కి పైగా ఎరువుల దుకాణాలు ఉన్నప్పటికీ.. యూరియా మాత్రం ఒక్కచోటకే వస్తోందని రైతులు విమర్శించారు. చాలినంత సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కొరత ఎప్పుడు తీరుతుంది? ప్రభుత్వం ఎప్పుడు చొరవ తీసుకుంటుంది?చాలినంత యూరియా ఎప్పుడు వస్తుంది? "ఇలాగే పరిస్థితి కొనసాగితే పంట దిగుబడి తగ్గిపోతుంది. పెట్టుబడులు తిరిగి రావు. అప్పుల పాలవుతాం" అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జోస్ అలుకాస్ జ్యువెలరీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ విరాళం..




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ పట్టణంలోని జోష్ అలుకాస్ జ్యువెలరీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు 51వేల విలువగల కంప్యూటర్ ను విరాళంగా అందజేశారు.ఈ మేరకు ఎడపల్లి మండలం లోని ఏఆర్పి క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జోష్ అలుకాస్ సంస్థ ప్రతినిధులు బ్రాంచ్ మేనేజర్ డానేష్,అకౌంట్స్ ఆఫీసర్ జితిన్ పిఆర్ఓ నరేందర్ లు మంగళవారం ఆపాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి కంప్యూటర్ ను అందజేశారు. సామాజిక బాధ్యత లో భాగంగా తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని కుమారి, ఉపాధ్యాయులు సాయిలు,పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**రూరల్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్‌తో చర్చించిన ఎంప్లాయిస్ జేఏసీ ఛైర్మన్ సుమన్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రూరల్ శాసనసభ్యుడు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని, జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డిని వారి వారి కార్యాలయాల్లో టీఎన్జీవో పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి వివిధ శాఖల ఉద్యోగులు, అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన రూరల్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు టిఎన్జీవో పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, వారితో పాటు జిల్లా సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

# "పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ సర్వే"

**సమీక్ష సమావేశంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఎస్ఐఆర్ – 2026 లో భాగంగా చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసీల్దార్ లతో ఎస్ఐఆర్ అమలు ఏర్పాట్ల సమీక్ష జరిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలు అందిన మీదట ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సింటుందన్నారు. 2002 ఓటరు జాబితా, 2025 ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఈ.సీ.ఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను చేపట్టాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓటరు జాబితా పక్కాగా రూపొందేలా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మెప్మా పీడీ రాజేందర్, డీడబ్ల్యూఓ రసూల్ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఏ.ఈ.ఆర్.ఓలు, కలెక్టరేట్ లోని సంబంధిత విభాగాల పర్యవేక్షకులు, సుపర్వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# ఘనంగా జేసిఐ ఇందూరు వారోత్సవాల ముగింపు వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన బిసిటియు జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టి.ఎన్.జీఓ భవన్ లో జేసీఐ నిజామాబాద్ ఇందూర్ ఆధ్వర్యంలో జేసీఐ వారం 7వ రోజు ముగింపు వేడుకలు గౌతమి పెండోటి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బి సి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు, వారి ఉన్నత శిఖరాలకు ఎదగడానికి శిక్షణలు ఇస్తూ ఇంత చక్కటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న జేసీఐ అధ్యక్షురాలు, వారి సభ్యులను అభినందించారు. జోన్ 12 జేసీఐ వారోత్సవాల అధికారి నయన్ జోన్ 12 అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఐ వారోత్సవాలకు సహకరించిన యోగా మాస్టర్ డాక్టర్ ఐశ్వర్య, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ శ్రీహరి తిరునగరిని సన్మానించారు. ప్రిన్సిపల్ కల్పనా, వీణకు బహుమతులు ప్రదానం చేశారు. జేసీఐ వారాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రాజెక్ట్ చైర్మన్లు, సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అలాగే పూర్వ అధ్యక్షులను సత్కరించారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యాలు, హాస్య స్కిట్లు, వెంట్రిలోక్విజం, మిమిక్రీ కళాకారుడు శంకర్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా జిల్లా బి సి ఉపాధ్యాయుల సంఘం ముఖ్య కార్యదర్శి రాఘవపురం గోపాల కృష్ణ, ప్రత్యేక అతిథులుగా తెలంగాణ మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర కులకర్ణి, వారోత్సవాల చైర్మన్ రమేష్ కర్కా, కార్యదర్శి జైపాల్, పూర్వ అధ్యక్షుడు వడ్డీ శ్రీనివాస్, కోటగిరి చంద్రశేఖర్, పూర్ణ చందర్, పెండోటి చంద్రశేఖర్, యాదేశ్ గౌడ్, మనోజ్ కుమార్, సభ్యులు వినోద్, తేజస్వి, యశ్వంత్, హనుమండ్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమే


**చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదు : సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రైతాంగ పోరాట విషయాలను ప్రజల్లోకి విస్తృతంగా వివరించే పనిలో భాగంగా ముబారక్ నగర్ లోని బీడీ కంపెనీలో కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు మాట్లాడుతూ నిజాం నవాబుకు తాబేదారులుగా ఉన్న దొరలు, భూస్వాములు పటేల్, పట్వారిలు జాకీర్దారులు, జమీందారులు పేదలతో వెట్టి చాకిరి చేయించుకుంటూ వారిపైన దౌర్జన్యాలను చేస్తూ విపరీతమైన పనులను మోపటంతో వాటిని సహించలేక ప్రజల్లో తిరుగుబాటు వచ్చి కమ్యూనిస్టుల నాయకత్వంలో సంఘాలను ఏర్పాటు చేసుకొని కులమత ప్రాంతాలకు అతీతంగా దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి 3 వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యం ఏర్పాటు చేశారన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టులది అని ఆయన అన్నారు. ఈ పోరాటంలో 2 వేల మంది వరకు దొరలు, రజాకార్ ల చేతిలో ప్రాణాలు కోల్పోయారన్నారు. తరువాత పటేల్ సైన్యం దొరలకు వత్తాసు పలికారు దానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో మరో 2500 మంది పేదలు, కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారని, ఇంతటి చరిత్ర కమ్యూనిస్టు లకు ఉంటే దాన్ని వక్రీకరణ చేస్తున్న బిజెపి విధానాలను ఎండ గట్టి ఈ పోరాటంకు కమ్యూనిస్టులే వాదులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూర్జహాన్, కార్మిక నాయకులు సాయిలు, మోహన్, ఖాదర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పర్యవేక్షించారు. ఐ డి ఓ సి ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన గొల్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తన అక్క గొల్ల లక్ష్మీబాయి (50) పాము కాటుతో మరణించినట్లు రెంజల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ధర్మాబాద్‌లో నివసించే లక్ష్మీబాయి, ఈ నెల 9న తన తమ్ముడు శ్రీనివాస్ ఇంటికి వచ్చింది. 10న రాత్రి భోజనం చేసి పడుకున్న తర్వాత,అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో లక్ష్మీబాయిని గుర్తు తెలియని పాము కాటు వేసింది. వెంటనే ఆమెను 108 అంబులెన్స్‌లో బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఐదు రోజుల పాటు చికిత్స పొందిన తర్వాత, సోమవారం సాయంత్రం లక్ష్మీబాయి మరణించారు.తన అక్క మరణంపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని శ్రీనివాస్ పోలీసులకు తెలిపారు. దరఖాస్తు ఆధారంగా రెంజల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



హైదరాబాద్ విమోచనం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని 12 (తెలంగాణ) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల గ్రౌండ్ లో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్ ను 12( తెలంగాణ) బెటాలియన్ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ప్రియాజిత్ సూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) హైదరాబాద్ లిబరేషన్ డే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా ప్రశంసనీయమన్నారు. హైదరాబాద్ లిబరేషన్ లో పోరాడిన నాయకులు ఎవరు, తదితర అంశాలను ఫోటో ఎగ్జిబిషన్‌లో కలవన్నారు. అప్పట్లో జరిగిన వివిధ సంఘటనలు ఫోటో ఎగ్జిబిషన్ లో తెలియజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్ మాట్లాడుతూ.. ఈ ఎగ్జిబిషన్ లో నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు పోరాడిన రామ్ జి గోండు, కుమురం భీమ్, చాకలి ఐలమ్మ, బండి యాదగిరి, భాగ్యరెడ్డి వర్మ, కోదాటి నారాయణరావు, వందేమాతరం రామచంద్రరావు తదితరుల ప్రముఖుల ఫోటోలను ఏర్పాటు చేశామన్నారు. బైరాన్ పల్లి ఘటన, పరకాల మరణకాండ, బ్రిటిష్ సైన్యంపై తిరుగుబాటు, వందేమాతరం ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, ఆపరేషన్ పోలో వంటి ప్రధాన ఘట్టాలను వివరించే ఫోటోలు కూడా ప్రదర్శనకు ఉంచామన్నారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 18 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, డిస్ట్రిక్ ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. కె. రసూల్ బి, పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ సూపరిటెంట్ కే. జనార్ధన్ రెడ్డి, ఎన్ వై కే కోఆర్డినేటర్ శైలీ బెల్లాల్, ఆల్ ఇండియా రేడియో ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగా రత్నం, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, చరిత్ర విభాగపతి రమేష్ గౌడ్, ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, సీబీసీ, ఏపీఏ రషీద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ జెమ్స్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక వంశీ హెూటల్ లో ప్రముఖ ఇంజనీర్లకు ఘనంగా సన్మానించారు. ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజనీర్ ఆకుల నరేష్, అల్లడి నాగరాజు, టి. రాంప్రసాద్, జె. సత్యనారాయణ నలుగురిని శాలువాతో సన్మానించి భోకే, మొమెంటు అందించడం జరిగిందన్నారు. ఇంజనీర్లు ప్రపంచానికే పిల్లర్ లాంటి వారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాకాల నరసింహారావు, కార్యదర్శి గంజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచమంతా ఇంజనీర్ వ్యవస్థ పైనే ఆధారపడి ఉంది

**రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయంలో ఇంజనీర్స్ డే ను ఘనంగా ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు శ్యాంసుందర్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచం మొత్తం ఇంజనీర్ వ్యవస్థ పైన ఆధారపడి ఉంటుందని సమాజానికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నో సేవలు చేస్తారని ప్రతి సంవత్సరం రోటరీ ఆధ్వర్యంలో ఇంజనీర్లను ఘనంగా సన్మానిస్తామన్నారు. అందుకే ఈ ఇంజనీరింగ్ పురస్కరించుకొని నగరంలోని ప్రముఖ ఇంజనీర్లు దామోదర్ మాలు, బండారీ కరుణానంద్ యాదవ్, శ్యామ్ రాటీ లను శాలువాలో మెమెంటోతో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు రోటరీ క్లబ్ సభ్యులైన ఇంజనీర్ల అయిన సతీష్ షా, జుగల్ సోనీ లను గౌరవించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోవింద్ ఝువర్, వి. శ్రీనివాసరావు, రాజ్ కుమార్ సుబేదార్, రామ్ మాలు, పవన్ పాండే, డాక్టర్ అంకిత్ గర్వాల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఏఎస్ఐ లకు ఎస్సై లుగా ప్రమోషన్

**అభినందించిన పోలీసు కమిషనర్ సాయి చైతన్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో పని చేస్తున్న ఇద్దరు ఏఎస్ఐ లు ఎస్సైలుగా పదోన్నతులు పొందారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఏ ఎస్ ఐ నుంచి ఎస్ ఐ పి లుగా ఇద్దరు ప్రమోషన్ పొంది నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. గత కొంతకాలంగా ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న ఏఎస్ఐ లకు ఎస్ఐపి లుగా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వారికి పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారిలో బి. బాలశౌరి రాజు ట్రాఫిక్ ఏఎస్ఐ నుంచి నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ గా పదోన్నతి పొందారు. అదేవిధంగా దయాల్ సింగ్ నిజామాబాద్ రూరల్ పీఎస్ నుంచి నిర్మల్ జిల్లాకు ఎస్సైగా పదోన్నతి పొందారు.

## వివాదాస్పదంగా మారిన కుక్కల మృతి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం లోని పెంటఖుర్ధ్ గ్రామంలో వీధి కుక్కల మృతి వివాదాస్పదం గా మారింది. చనిపోయిన కుక్కలకు మంగళ వారం పోస్టు మార్టం నిర్వహించారు. గ్రామంలో కొందరు వీధి కుక్కల సంఖ్య పెరిగి పోవడంతో వాటిని చంపి వేయించారు. వీధి కుక్కలకు మందు పెట్టి చంపి వేయడం పై గ్రామానికి చెందిన కొందరు జంతుప్రేమికులను సంప్రదించగా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బోధన్ రూరల్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు వాటికీ పోస్టు మార్టం నిర్వహించారు..నాలుగు కుక్కలకు పశు వైద్య శాఖ సిబ్బంది పోస్టు మార్టం చేసినట్లు తెలుస్తుంది. జంతుప్రేమికుల ఫిర్యాదు మేరకు కుక్కలను చంపిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మచ్చుందర్ రెడ్డి తెలిపారు.

## ఆర్థిక సాయం అందించిన బిజెపి ఎన్ఆర్ఐ నాయకుడు కోనేరు శశాంక్

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



పోతంగల్ మండలం తిరుమలపూర్‌లో అనారోగ్యంతో మృతిచెందిన కోటగిరి సాయిలు కుటుంబానికి బిజెపి నాయకుడు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఆర్థిక సాయం అందించారు. గత రెండు రోజుల క్రితం సాయిలు మరణించగా, వారి కుటుంబానికి ఒక్క కొడుకు మాత్రమే ఉన్నాడు. అతనికి మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో, ఆర్థిక స్తోమత కూడా లేకపోవడంతో అంత్యక్రియలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ విషయాన్ని స్థానిక బిజెపి నాయకులు తెలియజేయగా, శశాంక్ వెంటనే స్పందించి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం పంపించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మర్కెల్లి ప్రకాష్ పటేల్, మండల ఉపాధ్యక్షుడు నాగనాథ్ పటేల్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు హరి పటేల్, కోశాధికారి సంజు మహారాజ్, రాజు పటేల్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు న్కెముద్దీన్, బూత్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, కార్యకర్తలు కాశయ్య, సురేష్, బసవరాజ్, బాబురావు, రాహుల్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు లేక రోడ్డు ప్రమాదాలు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రహదారులపై స్పీడ్ బ్రేకర్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బోధన్ పట్టణం లోని అంబేద్కర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోధన్ బై పాస్ కు ఇరువైపుల ఉన్న అంబేద్కర్ కాలనీ విస్తరణ లో భాగంగా రోడ్డు ఎత్తు పెంచడంతో పాటు స్పీడ్ బ్రేకర్లు వేయడం మరిచిపోయారు. నేషనల్ హైవే బై పాస్ కావడంతో నిత్యం వందలాది వాహనాలు ఈ బై పాస్ ద్వారా మహారాష్ట్ర గ్రామాలకు నిజామాబాద్ కు రాక పోకలు సాగిస్తూ ఉంటాయి. స్పీడు బ్రేకర్లు లేక పోవడంతో తాము తరచూ రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నట్లు కాలనీ వాసులు వార్డ్ ఇంచార్జ్ చిత్రాల ప్రమోద్ కుమార్ చిన్నాతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు, పట్టణ సిఐ వెంకటనారాయణకు తెలిపారు. రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు కిరువైపులా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ రోడ్డు కిరువైపులా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయిస్తామని అన్నారని కాలనీవాసులు తెలిపారు. పట్టణ సీఐ వెంకట నారాయణ స్పందించి వెంటనే రోడ్డుకు ఇరువైపులా భారీ గేట్లను దగ్గరుండి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, చిత్రాల ప్రమోద్ కుమార్ పట్టణ సీఐ కు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట ఎస్సై భాస్కరాచార్య, ట్రాఫిక్ పోలీస్ చందర్, కాలనీవాసులు ఉన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకకు ముస్తాబైన కలెక్టరేట్

**తుది ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించ తలపెట్టిన ప్రజాపాలన దినోత్సవ వేడుకకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) ముస్తాబైంది. తుది ఏర్పాట్లను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యలు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టరేట్ లో నిర్వహించనున్న ఈ వేడుక కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉదయం 10 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు. ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కలెక్టర్, సీ.పీ ప్రజాపాలన దినోత్సవ తుది ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. వేదిక, ఆహూతులకు సిటింగ్ ఏర్పాట్లు, తదితర వాటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.


## విద్యా రంగం బలోపేతానికి ప్రభుత్వం చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షిస్తూ ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యవసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి, ప్రశ్నలు అడిగి, వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన సాలూర తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో కలిసి మండలంలో భూభారతి అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ శశి భూషణ్ ను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ కోసం ముందస్తుగానే అవసరమైన జాబితాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎస్.ఐ.ఆర్ ను పకడ్బందీగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి సన్మానించిన ఆగ్రో ఛైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మంగళవారం హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ ఛైర్మన్ కాసులబాలరాజు. ఈ సందర్భంగా వారు బాన్సువాడ నియోజకవర్గంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులపై ఇష్ట గోష్టిక చర్చించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## సహకార బ్యాంకులు రైతుల అభివృద్ధి కోసం స్థాపించబడ్డాయి

**మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సహకార బ్యాంకులు దాదాపు 100 సంవత్సరాల కంటే ముందు రైతుల అభివృద్ధి కోసం స్థాపించబడ్డాయని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లో అధ్యక్షుడు కుంట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంఘ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ లావాదేవీలను సంస్థ అభివృద్ధిని అధికారులకు ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సహకార బ్యాంకులను దాదాపు 100 సంవత్సరాల కంటే ముందు రైతుల అభివృద్ధి కొరకు స్థాపించడం జరిగిందని, రైతులు పండించిన పంటకు రైతులకు లాభం చేకూరాలని ఆలోచనతో సహకార రంగాలను ప్రారంభించడం జరిగిందని, సహకార సంఘాలు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందించాలని రైతులు క్షేమంగా ఉంటేనే సహకార సంఘాలు అభివృద్ధి చెందుతాయని సుదర్శన్ రెడ్డి అన్నారు. గతంలో ఉన్న ప్రతినిధుల ద్వారా సంస్థ నష్టాల్లోకి వెళితే ప్రస్తుతం నూతనంగా వచ్చిన కార్యవర్గ సభ్యులు అధికారులు కలిసి 17 శాతం నష్టాల్లో ఉన్న సంస్థను 10 శాతం రికవరీ చేసి లాభాల్లోకి తీసుకువచ్చినందుకు వారికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ కంపెనీ అయిన ఇఫ్కో రసాయనిక యూరియా చల్లడం బదులు నానో యూరియా స్ప్రే మెరుగ్గా ఉంటుందని ఆలోచనతో యూరియాను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఎందుకంటే ప్రస్తుతం వాడుతున్న యూరియా ద్వారా క్యాన్సర్ బారిన ప్రజలు పడుతున్నారని అదేవిధంగా పంట పొలాలు కూడా యూరియా చల్లడం ద్వారా ఒకేసారి నలుపు కి వచ్చి తెగుళ్లను తట్టుకునే శక్తి క్షీణిస్తుందని తద్వారా తెగుళ్ల సమస్య ఎక్కువ అవుతుందని యూరియాను చల్లడం ద్వారా పంటకు కావాల్సిన అంత యూరియా తీసుకున్న తర్వాత మిగిలిన మిశ్రమం భూమిలో ఉండడం ద్వారా భూమి తన స్వభావాన్ని కోల్పోయి గట్టిగా మారుతుందని నీరును నిలువ చేసుకునే సామర్థ్యం తగ్గిపోతుంది అని తద్వారా భూమి గట్టి పడటంతో సౌడుగా ఏర్పడి పంట పొలాలు బీడు భూములగా మారుతున్నాయన్నారు. వీటన్నింటిని అధిగమించడానికి రైతులకు నానో యూరియాను వాడాలని అధికారులు కూడా రైతులకు గ్రామాలలోకి వెళ్తూ నానో యూరియా పై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా డ్రోన్లు సబ్సిడీ ద్వారా ప్రభుత్వం కల్పించే దిశగా అడుగులు వేస్తుందని జిల్లాకు డ్రోన్లు తెప్పించి రైతులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. అదేవిధంగా రైతులు పొలాలలో పంట మార్పిడి పద్ధతి అవలంబించాలని గతంలో నిజామాబాద్ లో బోధన్ షుగర్ ఫ్యాక్టరీ నడుస్తున్న సమయంలో రైతులు రెండు సంవత్సరాలు చెరుకు వేసి మళ్లీ ఒక పంట వరి వేసే వారిని తద్వారా పంట మార్పిడి ద్వారా పంట పోలాలు సార్వంతంగా మారి దిగుబడి ఎక్కువ వచ్చేదని ప్రస్తుతం రైతులు కూడా పంటమార్పత్తి పద్ధతి అవలంబించి పెంచుకోవాలని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్, మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, నూడ ఛైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముత్యంరెడ్డి, బాల్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ఏడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
17-09-2025
6

# తూతూమంత్రంగానే అటవీ హక్కుల చట్టం అమలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**

అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన అటవీ హక్కుల చట్టం 2006 అమల్లోకి వచ్చి సుమారు 20 సంవత్సరాలు దాటినా తూతూమంత్రంగానే చట్టం అమలవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కనికరపు అశోక్ లు విమర్శించారు. జిల్లాలోని దండేపల్లి మండల సిపిఎం ప్రథమ మహాసభ మంగళవారం కోయపోచ గూడెంలో సిపిఎం నాయకులు రమేష్, ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా తాత్కాలిక అమరుల వీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సంకె రవి, అశోక్ లు మాట్లాడుతూ,దేశాన్ని,రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న పాలకులు పేదల సమస్యలను పరిష్కరించడం లేదని ఆరోపించారు. అటవీ హక్కుల చట్టం వచ్చినా భూమిపై ఆదివాసీలు,పేదలు హక్కులు పొందలేక పోతున్నారని, చట్టాన్ని అమలు చేయలెని పాలకులే,అధికారులే నేడు ఆదివాసీల,పేదలపై దాడులకు,దౌర్జన్యాలకు పాల్పడుతూ, అక్రమ కేసులు పెడుతూ,జైలు పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ వైఖరి మార్చుకోవాలని ప్రభుత్వాలకు, అధికారులకు సూచించారు. పోడు భూముల సమస్య పరిష్కారం కావాలంటే అటవీ హాక్కుల చట్టం - 2006 ను అమలు జరపవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దానిని అమలు జరపకుండా పేదల చేతుల్లో ఉన్న భూములను బలవంతంగా గుంజుకొని, ప్రజలను దిక్కులేని వారిగా చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో రాబోయే కాలంలో పేదలకు భూములు పంచాలని, సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే సాగులో ఉన్న ఆదివాసీ,పేదలకు అటవీ హక్కుల చట్టం - 2006 ప్రకారంగా హక్కు పత్రాలు



ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని అమలు చేయకుండా ఆదివాసి, పేదలపై నిర్బంధాలు ప్రయోగిస్తే తీవ్రమైన పోరాటాలు చేపట్టడం జరుగుతుందని మహాసభ లో తీర్మానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం సిపిఎం దండేపల్లి మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా కనికరపు అశోక్, సభ్యులుగా మద్దికుంట రమేష్, దోసండ్లా ఎల్లయ్య,గంధం రాజలింగు,మొడితే మహేశ్వరి,కొమ్రం సునీత,దోసండ్ల శ్యామల,నాగవత్ తార,ఓ రాజలింగు,పద్మ,పరమేష్,మోడీతే వెంకటేష్, పోశవ్వ, దోసండ్ల పోశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కే లింగన్న, సీనియర్ నాయకులు కే బుచ్చన్న,దండేపల్లి మండల నాయకులు గంధం రాజలింగు,మహేశ్వరి,సునీత,దొసండ్ల పొషం,మద్దికుంట రాజం,మోడితే పోషవ్వ,బొడ రాజేశ్వరి, ఎస్కే అబ్దుల్లా,అంబటి లక్ష్మణ్,ఆత్రం రాజు లు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేసిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




హైదరాబాద్ లిబరేషన్ డే వేడుకలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కళాకారులు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి. ధర్మ నాయక్, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, డిస్ట్రిక్ ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. కె. రసూల్ బి, పోస్టల్ డిపార్ట్మెంట్ సీనియర్ సూపర్డెంట్ కే. జనార్దన్ రెడ్డి, ఎన్ వై కే కోఆర్డినేటర్ బి. శైలీ, ఆల్ ఇండియా రేడియో ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగా రత్నం, కళాశాల పిఆర్ ఓ డాక్టర్ దండు స్వామి, చరిత్ర విభాగపతి రమేష్ గౌడ్, ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బాలమణి, సీబీసీ, ఏపీఏ రషిద్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట చరిత్రను పార్టీ పుస్తకాల్లో చేర్చాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు పాఠ్యపుస్తకాలలో చేర్చాలని జిల్లాలోని సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. 77వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జిల్లాలోని తాండూరు మండలం మాదారం టౌన్షిప్ లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటియుసి గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి జెండాను ఆవిష్కరించారు. అనంతరం బానేష్ మాట్లాడుతూ, భూస్వాములు, నైజాం పాలనకు వ్యతిరేకంగా వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిన పోరాటంలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, మొయిద్దిన్ ఎంతోమంది కమ్యూనిస్టు నేతలు అమరులయ్యారని తెలిపారు. రజాకారుల పాలనను అంతం చేయడానికి 4,500 మంది అమరులయ్యారని, ఈ పోరాటంలో 3000 గ్రామాలు విముక్తి పొందగా, పదివేల వేల ఎకరాల భూమిని ప్రజలకు పంచి పెట్టడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు నాయకత్వంలో జరిగిన ఈ పోరాటంలో ఎంతో మంది ముందుకొచ్చి, ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. రైతాంగ సాయుధ పోరాట యోధులకు పింఛన్లు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. అమరుల త్యాగాలను గుర్తించకుండా బిజెపి మతం రంగు పులమడం శోచనీయమన్నారు మ. సాయుధ పోరాటానికి సంబంధం లేని వారు సాయితో రైతాంగ పోరాటాన్ని మతపరమైన పోరాటంగా మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మలిశెట్టి సత్యనారాయణ, మాదారం టౌన్ షిప్ కార్యదర్శి పట్టి శంకర్, ఏఐటీయూసీ నాయకులు సముద్రాల ఆనంద్, గద్దె శివరావు, గుండేటి రామచందర్, ముత్తినేని శంకర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు ఎడ్ల గోపాల్ లు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తో కలిసి రైతులతో మాట్లాడారు. వ్యవసాయ సాగుకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భీమారం మండలంలో గత సంవత్సరం 14 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగించబడిందని, ఈ సంవత్సరం ఇప్పటికే 11 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా మండలంలో అవసరం ఉన్న ప్రకారం 3, 4 రోజులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో యూరియా అందుబాటులో ఉంచడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూరియాను వ్యవసాయ సాగుకు మాత్రమే వినియోగించాలని సూచించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, సామాగ్రి భద్రపరచు గది, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యమైన నిత్యావసర సరుకులు, తాజా కూరగాయలను వినియోగించాలని, వంట సిబ్బంది పరిశుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. 6వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో 'సేవా పక్వాడా' కార్యక్రమ సమావేశం..



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా పక్వాడా' కార్యక్రమంలో భాగంగా ఎడపల్లి మండలంలో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యశాలకు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, సేవా పక్వాడా జిల్లా కో-కన్వీనర్ కందగట్ల రాంచందర్ అలాగే జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి కూరెళ్ల శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా,ముఖ్య అతిథులు రాంచందర్, శ్రీధర్ మాట్లాడుతూ... రాబోయే 15 రోజుల్లో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాల గురించి పార్టీ నాయకులకు వివరించారు. అంతేకాకుండా, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయడం, అలాగే విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యత గురించి కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు గెంటె శ్రీనివాస్ యాదవ్,సాయి వేణు, మండల ఉపాధ్యక్షులు భట్టు రాజు, మండల కోశాధికారి అనిరుధ్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు పిట్ల రాము, గిరిజన మోర్చా అధ్యక్షుడు నేనావత్ రమేష్, సీనియర్ నాయకులు బాలరాజు గౌడ్, సురేష్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, శివ చైతన్య, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ పెయింటింగ్ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం పట్టణ పెయింటింగ్ కార్మిక సంఘం సమావేశం నిర్వహించి, అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా వివిధ కుల సంఘాల, కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య ను గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోగా, సంఘం అధ్యక్షుడిగా బత్తుల మీనయ్య, ఉపాధ్యక్షుడిగా బత్తిని శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ రవి, కోశాధికారిగా గోరంట్ల వెంకటస్వామి, ఆర్గనైజర్ గా ఆవుల శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. అనంతరం గాండ్ల సమ్మయ్య, మీనయ్య లు మాట్లాడుతూ, నేటి సమావేశానికి పట్టణానికి చెందిన సుమారు 200 మంది పెయింటింగ్ కార్మిక సభ్యులు హాజరుకాగా, సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సంఘం ఆధ్వర్యంలో పెయింటింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# బావిలో దూకి మహిళ ఆత్మహత్య

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణంలోని దీపక్ నగర్ చెందిన పిట్టల లక్ష్మి (65) అనారోగ్య సమస్యలతో, జీవితంపై విరక్తితో బావిలో దూకి ఆత్మహత్య చేసుకొంది. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం, లక్ష్మి గత సంవత్సర కాలంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, ఆమెకు నలుగురు కొడుకులు ఉండగా, పెద్ద కుమారుడు గతంలో కిడ్నీ సమస్యతో చనిపోగా, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, కొడుకు మరణంతో మనస్థాపానికి గురైన లక్ష్మీ ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. ఈ మేరకు మృతురాలి చిన్న కుమారుడు పిట్టల రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# అక్రమ మద్యం విక్రేత రిమాండ్



## సంస్థాన్ నారాయణపురం పోలీసులు అరెస్ట్

**టైమ్స్ ఆఫ్ వార్త- సంస్థాన్ నారాయణపురం (రిపోర్టర్ గజం శ్రవణ్‌నేత):**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు చార్జీ షీట్ దాఖలు చేశారు.సర్వేల్ గ్రామానికి చెందిన బోయ సత్తయ్య (తండ్రి లచ్చయ్య) తన గ్రామంలో బెల్ట్ షాప్ నడుపుతూ పట్టుబడ్డాడు. విచారణ అనంతరం నారాయణపురం పోలీసులు కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అయితే సత్తయ్య తరచూ కోర్టు హాజరుకు గైర్హాజరయ్యాడు. దీంతో చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఆ వారెంట్ మేరకు పోలీసులు సత్తయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా, జడ్జి అతనిని రిమాండ్‌పై నల్గొండ జిల్లా జైలుకు తరలించారు. ఈ విషయాన్ని నారాయణపురం ఎస్ఐ జగన్ మీడియాకు తెలిపారు.

# కోలిండియా స్థాయి పోటీలో రాణించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణి క్రీడాకారులు కోలిండియా స్థాయి జరిగే పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరిచి, రాణించాలని ఎస్ఓటు విజయ్ ప్రసాద్ తెలిపారు. ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21 వార్షిక క్రీడల్లో భాగంగా పట్టణంలోని స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన అవుట్ డోర్ కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగులను, క్రీడలకు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి సైతం తోడ్పడతాయని తెలిపారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారన్నారు.

# తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాథుని సుదర్శన్, జిల్లా సమితి సభ్యుడు, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 77వ వార్షికోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా సాయుధ పోరాట అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ సీనియర్ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భీమనాథుని సుదర్శన్, శైలేంద్ర సత్యనారాయణ లు మాట్లాడుతూ, సెప్టెంబర్ 11 నుండి 17 వరకు గ్రామస్థాయి నుండి పట్టణ, మండల కేంద్రాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తూ, సాయుధ పోరాట చరిత్రను, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సెమినార్లు, సదస్సులు, సమావేశాలు నిర్వహించి, నేటి సమాజానికి తెలిసే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 17 ముగింపు సభ హైదరాబాద్, రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ ముగింపు సభకు పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నవాబు లకు వ్యతిరేకం,గా జమీందారు, జాగీర్దాలు, దేశముఖ్, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిందని, ఈ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణించడం జరిగిందని గుర్తు చేశారు. భువనగిరిలో జరిగిన. ఆంధ్ర మహాసభలో తెలంగాణ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి, పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మొహియుద్దీన్ లు గేరిల్లా దళాలను ఏర్పాటు చేసి, మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ది తెలిపారు. ఈ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలను వదిలిలారన్నారు. ఈ పోరాట ఉద్యమ స్ఫూర్తితోనే హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో సెప్టెంబర్ 17 న విలీనం చేసి, నిజాం నవాబులు వెళ్లిపోవడం జరిగిందని తెలిపారు.




నేడు కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం హిందూ, ముస్లిం మధ్య జరిగినటువంటి పోరాటమని వక్రీకరిస్తుందని ఆరోపించారు. స్వాతంత్ర్యం కొరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం కొరకు ఏనాడు బిజెపి గానీ ఆర్ఎస్ఎస్ గాని పోరాటంలో పాల్గొనలేదని, ఆ చరిత్ర వారికి తెలియదన్నారు. ఆనాడు హైదరాబాద్ సంస్థానంతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు ఉండేవని,ఈనాడు ఆ రాష్ట్రాలు తెలంగాణ సాయుధ పోరాట విలీన దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని, సాయుధ పోరాట చరిత్రను అమరవీరుల త్యాగాలను పాఠ్యపుస్తకాలలో చేర్పించి నేటి సమాజానికి తెలిసే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బండారి రాజేశం, జెట్టి మల్లయ్య, బియ్యాల పద్మ, ఏఐటియుసి నాయకులు సిహెచ్చి శర్మ, మర్రి కుమారస్వామి, జి సుదర్శన్ రెడ్డి, సివి రమణ, ఈ రాజేశ్వరరావు, మస్క భూమయ్య, ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు ఎండి రసూల్, జక్కనబోయిన సమేందర్, తాళ్లపల్లి వీరన్న, గజ్జల గోపాల్, పిట్టల రవి, గడ్డం సంతు, జి గోవర్ధన్, జంజీరాల సతీష్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (17-09-2025)M_times of varha main (13-2).qxd 9/17/2025 6:37 AM Page 7

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రజలకు మరింత చేరువలో పాస్‌పోర్టు సేవలు

## రాయదుర్గంలో అత్యాధునిక సదుపాయాలతో కొత్త పాస్‌పోర్టు సేవా కేంద్రం



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాయదుర్గంలో అత్యాధునిక సదుపాయాలతో కొత్త పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ స్నేహజ (IFS)తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. "శేరిలింగంపల్లి ప్రజలకు పాస్‌పోర్టు సేవలు మరింత చేరువలో, వేగంగా అందుబాటులోకి రావడం సంతోషంగా ఉంది. ఈ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "పాస్‌పోర్టు అనేది భారతీయుల అంతర్జాతీయ గుర్తింపు పత్రం. యువత అవసరం ఏర్పడే ముందే పాస్‌పోర్టు తీసుకోవాలి" అని సూచించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్త కేంద్రంలో రోజుకు వెయ్యి స్లాట్లు అందుబాటులో ఉంటాయి. దీంతో సేవల సామర్థ్యం గణనీయంగా పెరుగనుంది. టోలీచౌకీ షేక్‌పేట్‌లోని ఆనంద్ సిలికాన్ చిప్ భవనంలో ఇప్పటివరకు కొనసాగిన పాస్‌పోర్టు సేవా కేంద్రాన్ని రాయదుర్గంలోని సిరి బిల్డింగ్‌కు మార్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014లో దేశవ్యాప్తంగా 110 పాస్‌పోర్టు సేవా కేంద్రాలుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 550 దాటిందని అధికారులు వివరించారు. పాస్‌పోర్టు జారీ ప్రక్రియను సులభతరం చేస్తూ వేగవంతం చేయడం వల్ల ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దు

## గ్రూప్-1 ర్యాంకర్లు కష్టపడి చదివారు

## వారిని చులకన చేసి మాట్లాడడంసరికాదు

## మీడియా సమావేశంలో ర్యాంకర్ల తల్లిదండ్రుల ఆవేదన

హైదరాబాద్ : పిల్లల భవిష్యత్తుతో రాజకీయాలు వద్దని గ్రూప్-1 ర్యాంకర్ల తల్లిదండ్రులు కోరారు. తమ పిల్లలు కష్టపడి చదివి ర్యాంకులు సాధిస్తే కోట్లు పెట్టి కొన్నారని అభాండాలు వేస్తున్నారని వాపోయారు. రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నారని కొందరు ఆరోపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంత డబ్బే ఉంటే తమ పిల్లఉ ఉద్యోగాలు కొనుక్కోవాల్సిన ఖర్మ లేదన్నారు. ఇటీవలి హైకోర్టు తీర్పు, వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గ్రూప్-1 ర్యాంకర్లు, వారి తల్లిదండ్రులు కొందరు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈనెల 9న గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని వాటిని రద్దు చేయాలని కోరుతూ కొందరు, వాటిని రద్దు చేయరాదంటూ మరికొందరు దాఖలు చేసిన 12 పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు.. 222 పేజీల తీర్పును వెలువరించింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు మీడియా సమావేశం నిర్వహించారు.అసత్య ఆరోపణలతో మనోవేదనకు గురిచేస్తున్నారని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు.గ్రూప్-1 పరీక్షల వివాదాన్ని రాజకీయం చేయొద్దని,. కొందరు నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆరోపణలు చేసేవారు వాటిని నిరూపించాలన్నారు. అప్పులు చేసి, ఓ పూట తిని.. మరో పూట తినక రెక్కలు ముక్కలయ్యేలా మా పిల్లలను కష్టపడి చదివించాం. ఎన్నో త్యాగాలు చేసి చదివిస్తే రూ.3 కోట్లు- ఇచ్చి ఉద్యోగాలు కొనుక్కున్నట్లు నిందలు వేస్తున్నారు.

# ఎద్దు దాడి ఘటనలో వ్యక్తి మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో ఎద్దు దాడి చేసిన ఘటనలో జిల్లాలోని బుధకుర్ద్ గ్రామానికి చెందిన జంగపల్లి రాజారామ్(69) అనే వ్యక్తి మృతి చెందాడు. తాళ్లగురిజాల ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, రాజారాం పని నిమిత్తం పట్టణంలోని రవీంద్ర నగర్ వెళ్లగా అక్కడ బాల భారతి పాఠశాల ముందు ఒక ఎద్దు ముక్కు త్రాడుతో ఇబ్బంది పడుతుండగా గమనించిన అతను ఎద్దు వద్దకు వెళ్లి త్రాడును సరిచేసే క్రమంలో ఎద్దు అతన్ని పొడిచి, దూరంగా విసిరికొట్టుంది. అతను పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి గుద్దుకొని కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో రాజారాంకు పొట్ట భాగంలో తీవ్ర గాయం కాగా అతనిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రి తీసుకువెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు రాజారాం అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఈ మేరకు మృతిని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# పిఆర్టియు టిఎస్ జిల్లా కార్యవర్గంలో ఇరువురికి స్థానం



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**

ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ టిఎస్ (పిఆర్టియు టిఎస్) జిల్లా శాఖలో జిల్లాలోని కాసీపేట మండలం నుండి ఇరువురు ఉపాధ్యాయులకు చోటు కల్పించడం జరిగిందని సంఘం జిల్లా అధ్యక్షుడు కొట్టె శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చ మోహన్ రావు లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. కాసీపేట మండలంలోని పిఎం శ్రీ ప్రభుత్వ మోడల్ పాఠశాలలో తెలుగు పిజిటి గా విధులు నిర్వహిస్తున్న అంద నాగ మల్లయ్య ను జిల్లా ఉపాధ్యక్షుడిగా, అదే విధంగా పాత వరిపేట లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటి గా విధులు నిర్వహిస్తున్న నర్ర తిరుపతి ని జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. వీరు జిల్లా కార్యవర్గంలో వారి సేవలందిస్తూనే, మండల కమిటీతో సమన్వయం చేసుకుంటూ, సంఘం అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

# జాపతి అభిలాష్ జ్ఞాపకార్థం సాయి భోజన్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత జాపతి అభిలాష్ జ్ఞాపకార్థం అతని తల్లి జాపతి జలజ, వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఆసుపత్రిలోని గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ట్రస్ట్ తో ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ లు తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి, గుండేటి మొండి, గొర్లపల్లి సంతోష్, గుజ్జుల వెంకటేష్, ఆరెల్లి కుమార్, దాతలు తోట రాజేశ్వరరావు లు పాల్గొన్నారు.

# గోదావరి నదిలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ఎగువ ప్రాంతాల నుండి గోదావరి నదిలో నీరు చేరుతున్న దృష్ట్యా నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీర ప్రాంతాన్ని మండల తహశీల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతాలలో వర్షం కురుస్తున్నందున ప్రాజెక్టుల నుండి వరద నీరు గోదావరి నదిలోకి చేరుతుందని, ఈ నేపథ్యంలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఇందు కొరకు పోలీస్, మున్సిపల్ శాఖల నుండి సిబ్బందిని నియమించి గోదావరి నది తీర ప్రాంతంలో నీటి పరిస్థితిని పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలను సందర్శించిన మోడల్ పాఠశాలల అదనపు సంచాలకులు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని పీఎంశ్రీ ప్రభుత్వ మోడల్(ఆదర్శ) పాఠశాలను మంగళవారం మోడల్ పాఠశాలల అదనపు సంచాలకులు శ్రీనివాస్ చారి, జిల్లా విద్యాధికారి యాదయ్య, మండల విద్యాధికారి దత్తుమూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాట్లాడుతూ, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు సెప్టెంబర్ 16, 17న వారికి కేటాయించిన జిల్లాలోని పాఠశాలలను సందర్శించాలని సూచించారని, అందులో భాగంగానే జిల్లాలోని పాఠశాలలను సందర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా చక్కగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఈసందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాల వాతావరణం బాగుందని, విద్యార్థుల ప్రగతి సైతం బాగుందని ప్రశంసిస్తూ, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. పాఠశాలకు విచ్చేసిన విద్య అధికారులను పాఠశాల విద్యార్థులు మొక్కను బహుకరించి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం...

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**

బాన్సువాడ ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ, పీజీ, కాలేజీలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ గంగాధర్ ఓజోన్ పొర ప్రాముఖ్యతను వివరించారు. రసాయన శాస్త్ర విభాగ అధిపతి చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటడం ద్వారా ఓజోన్ పరిరక్షణలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో జి. మోహన్ రావు, సి.హెచ్. భగవాన్ రెడ్డి, ఐ. క్యు. ఏ.సి. కోఆర్డినేటర్ వినయ్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆదరించు సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



పట్టణంలోని దీపక్ నగర్ కు చెందిన శంకర్ గతి కొన్ని రోజుల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం పట్టణంలోని శంకర్ నివాసంలో ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో శంకర్ కుటుంబ సభ్యులు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కంపాటి మురళి మాట్లాడుతూ, శంకర్ టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడని, అతనికి భార్య, ఇద్దరు పిల్లలు, కుమార్తె, వికలాంగులైన కుమారుడు కలరని తెలిపారు. శంకర్ పక్షవాతంతో గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతుండటంతో వారి కుటుంబం జీవన ఉపాధిని కోల్పోయి, కుటుంబ పరిస్థితి దయనీయంగా మారాయన్నారు. వారికి సేవాసమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు సీపతి రమేష్, వరద రాబర్ట్, తొగార్రి జోసెఫ్, బుంగ ప్రకాష్ లు పాల్గొన్నారు.



# రాష్ట్ర బిజెపి అధ్యక్షులుని కలిసిన దేశిన్ని

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

హైదరాబాద్ ముఖర్జీ భవన్ లో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావుని కలిసిన దేశిన్ని గోపాలరావు.

# కోట దుర్గమ్మ ఆలయంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం







**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లిలోని శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం అన్నప్రసాద వితరణ మహోత్సవం వైభవంగా జరిగింది. అమ్మవారి భక్తులు రుద్రాంగి ఉదయ్‌శ్రీ-గంగాధర్ గుప్తా, జాగృతి హాస్పిటల్ బాన్సువాడ నిర్వాహకుల ఆర్థిక సౌజన్యంతో ఈ మహోత్సవం నిర్వహించారు. ముందుగా అమ్మవారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం జరిపి, అలంకరించి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. మహిళలు సామూహికంగా కుంకుమార్చన నిర్వహించగా, లలిత, విష్ణు, సహస్రనామ పారాయణం చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ జరగగా, సాయంత్రం పల్లకీ సేవ, రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద దాతలను ఆలయ కమిటీ తరఫున పూలమాలలు వేసి, శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు చిదుర శివకుమార్ గుప్తా, అధ్యక్షుడు నరేష్, కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## అమ్మవారి భక్తురాలి వెండి కానుక

అమ్మవారి భక్తురాలు, కామారెడ్డి నివాసి బలరామన్ మనోరమ ఆలయానికి 48 తులాల వెండి పళ్లెం, కుంకుమభరణి భక్తుల సమక్షంలో మంగళవారం అందజేశారు. వారి కుటుంబంపై విశ్వపాలిని జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మనోరమను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
17-09-2025


# తెలంగాణ తిరుమల దేవస్థానం చుట్టూ వివాదాలు

### స్వామివారి డబ్బులు కాజేశాడంటూ నా పై తప్పుడు ప్రచారం

### తడి వస్త్రాలతో కొండపైకి ఎక్కడానికి నేను సిద్ధం.. మీరు సిద్ధమా? : ద్రోణవల్లి సతీష్

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**
ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తెలంగాణ తిరుమల దేవస్థానంపై రాజకీయ ఆరోపణలు ముదురుతున్నాయి. కోట్ల రూపాయల నిధులు, భక్తుల విరాళాల వినియోగంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




#### ఆలయ అభివృద్ధి చరిత్ర

1950లో ఒక నిరుపేద భక్తుడు ప్రతిష్ఠించిన శ్రీనివాస విగ్రహంతో ఆరంభమైన ఈ ఆలయ అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు కీలక పాత్ర పోషించారు. రహదారి నిర్మాణం కోసం మాజీ ముఖ్యమంత్రి నందమూరి హరికృష్ణ రూ.10 లక్షల విరాళం ఇవ్వగా, ద్రోణవల్లి సతీష్, కమ్మ సత్యనారాయణల కృషితో భక్తులు ముందుకు వచ్చి దారిని నిర్మించారు. తర్వాత గులాబీ ప్రభుత్వంలో కేసీఆర్ చేతుల మీదుగా నూతన ఆలయం ప్రారంభమైంది. ప్రభుత్వం నుంచి మొత్తం రూ.30 కోట్ల నిధులు మంజూర య్యాయి. గోపురాలు, కళ్యాణ మండపం, వసతి గృహం, రహదారి విస్తరణ పనులు చేపట్టారు.

#### "స్వామివారి డబ్బులు మింగేశాడా?"

ఇటీవల సోషల్ మీడియాలో, "ద్రోణవల్లి సతీష్ ఆలయ నిధులు మింగేశాడు" అన్న ఆరోపణలు వినిపించాయి. దీనిపై ఆయన స్పందిస్తూ నాకు రూ.25 లక్షలు ఇచ్చింది ఆలయ కమిటీ. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశం మేరకే ఇచ్చారు. నా బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో అప్పుగా తీసుకున్నాను. బిల్లులు రాగానే వడ్డీతో తిరిగి చెల్లిస్తానని అప్పుడే చెప్పాను. నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

#### తడి వస్త్రాలతో కొండపైకి రాగలరా?

ఆరోపణలపై సతీష్ తీవ్రంగా స్పందిస్తూ స్వామివారి డబ్బులు కాజేశానని చెప్పేవారు ఉంటే, తడి వస్త్రాలతో కొండపైకి ఎక్కుదాం. నేను సిద్ధంగా ఉన్నాను. వారు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

#### భక్తుల డిమాండ్

భక్తులు మాట్లాడుతూ "భారీ విరాళాలు, బంగారం, వెండి వస్తున్నాయి. ఇవన్నీ ఎవరి ఆధీనంలో ఉన్నాయి? ఎవరు వాడుతున్నారు? పారదర్శకత కావాలి. ఆలయాన్ని ప్రభుత్వం దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలి అని డిమాండ్ చేశారు.

## సింగరేణి క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–**
సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ)2025 26 సంవత్సరానికి గాను ఇండోర్ గేమ్స్ నియర్ బై ఏరియా పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తులను ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి క్రీడాకారులు కోలిండియా స్థాయి పోటీలో రాణించి, సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సీనియర్ పిఓ క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్,ఐటి మేనేజర్ రవి, ఏఐటియుసి నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై అఖిల భారత ఐక్య రైతు సంఘం నిరసన...

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**
తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన యూరియా కొరతపై అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ బుధవారం నిరసనకు దిగింది.ఎడపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన రైతులు,అనంతరం ఎమ్మార్వో దత్తాత్రికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ...యూరియా కొరతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా అన్నదాతలు రాత్రి, పగలు సహకార సంఘాల వద్ద పడిగాపులు కాస్తున్నా యూరియా దొరకడం లేదని అన్నారు. రైతుల ఇబ్బందులను వెంటనే గుర్తించి, వారికి సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలపైనా మండిపడ్డారు. ముఖ్యంగా, వృద్ధాప్య పింఛన్ల దరఖాస్తుదారులు 19 నెలలుగా ఎదురుచూస్తున్నారని, కానీ ప్రభుత్వం ఆ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని గుమ్ముల గంగాధర్ విమర్శించారు. వృద్ధులకు నెలకు రూ. 4,000, వికలాంగులకు రూ. 6,000 పింఛన్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఆ హామీని గాలికొదిలేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అంతేకాకుండా, ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 70,000 చొప్పున నష్టపరిహారం వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీపతి మల్లేష్, కాషా, రవి, సుదర్శన్,హన్మాండ్లు, ఎస్ కే నసీర్, సిద్ధపోశెట్టి,సాయికుమార్ తదితర అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్కూర్ సహకార సంఘం ఇన్చార్జి చైర్మన్‌గా ఇంగురాములు బాధ్యతల స్వీకారం

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



బీర్కూర్ ప్రాథమిక సహకార సంఘం ఇన్చార్జి చైర్మన్‌గా ఇంగురాములు మంగళవారం ఉదయం 11 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. డి.సి.ఓ రామ్మోహన్ ఉత్తర్వుల మేరకు సహకార సంఘం కార్యదర్శి విట్టల్ కొత్త చైర్మన్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంఘం సిబ్బంది ఇంగురాములను అభినందించారు. ఇంగురాములు మాట్లాడుతూ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి మార్గదర్శకత్వంలో, సంఘం డైరెక్టర్లు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతుల సహకారంతో బీర్కూర్ సహకార సంఘాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే ఉత్తమ సంఘంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాన ని తెలిపారు. తరువాత సంఘం కార్యదర్శి విట్టల్ నూతన చైర్మన్‌ను శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామరాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్, ఎంపీపీ రఘు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సందీప్, యువజన నాయకుడు శశికాంత్, సీనియర్ నాయకులు అంబలి బసవరాజ్, అవారి గంగారాం, పుల్లని పీరయ్య, బాన్సువాడ వెంకటి, సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ లాయక్, కోర్మే రఘు, మాజీ ఉప సర్పంచ్ ఎరుకల కిషన్, బ్రహ్మయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై, ఇంగురాములను అభినందించారు.

## చికిత్స నిమిత్తం ఆర్థికసహాయం

### పిఆర్‌టియు రూ.50 వేలు - పాఠశాల సిబ్బంది రూ.25 వేలు విరాళం



**టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్**
మాక్లూర్ మండలం అమ్రాద్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న రాంపూర్ లలితకు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఆర్థికసహాయం అందించారు. ఇటీవల విద్యార్థులకు వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు కుక్కర్ పేలి తీవ్ర గాయాలపాలైన లలిత ప్రస్తుతం నిజామాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమెకు వైద్యం నిమిత్తం మాక్లూర్ మండలం పిఆర్‌టియు–టిఎస్ ఉపాధ్యాయులు రూ.50 వేల విరాళం, అమ్రాద్ పాఠశాల ఉపాధ్యాయ బృందం రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని మంగళవారం బాధిత కుటుంబానికి పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్ అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సత్యనారాయణ, మండల పిఆర్‌టియు అధ్యక్షులు నగేష్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో బంగారం రాగి అన్వేషణనకు సింగరేణికి లైసెన్స్

### లైసెన్స్ పత్రాలు అందజేసిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి

### స్వీకరించిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–**
సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ చేయడానికి అనుమతిస్తూ జారీ చేసిన లైసెన్సులను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ కు అందజేశారు. మంగళవారం హైదరాబాద్ లోని టీ హబ్ లో కేంద్ర గనుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక ఖనిజాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెమినార్ లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి నుండి సింగరేణి సిఎండి ఎన్ బలరాం లైసెన్స్ పత్రాలను స్వీకరించారు. గత మార్చి నెలలో కేంద్ర గనుల శాఖ నిర్వహించిన కీలక ఖనిజాల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని 37.75 శాతం రాయల్టీతో కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ ప్రాంతంలో 199 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గల బంగారం, రాగి ఖనిజాల అన్వేషణ పనిని దక్కించుకుంది. దీనికి సంబంధించిన లైసెన్సు, ధ్రువీకరణ పత్రాలను నేడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కీలక ఖనిజ రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం కోసం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కృషి చేయాలన్నారు. దేశంలో కీలక ఖనిజ రంగం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 32 వేల కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. కీలక ఖనిజాల అన్వేషణకు వేలంపాటలో విజేతలైన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు. వెంటనే అన్వేషణ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ తో పాటు తెలంగాణ రాష్ట్ర డిపార్ట్మెంట్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ శాఖ డైరెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి, సింగరేణి ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు, కోఆర్డినేషన్, మార్కెటింగ్ జిఎం తాడబోయిన శ్రీనివాస్, ఎక్స్ప్లోరేషన్ జిఎం శ్రీనివాస్ రావు, ఆర్ అండ్ డి జిఎం కనకయ్య లు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ అవార్డ్స్ నామినేషన్ల గడువు ఈనెల 30 వరకు పొడిగింపు

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యా విభాగం**



డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు ఇన్స్పైర్ అవార్డ్స్ నామినేషన్ల గడువు ఈనెల 30 వరకు పొడిగించిన్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ వెల్లడించారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాల లోని అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు తప్పనిసరిగా సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రాజెక్టులను తప్పనిసరిగా ఈ నెల 30 లోపు నామినేషన్లు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. సెప్టెంబర్ 21 నుంచి సెలవుల ఉన్నందున 20వ తేదీ లోపు ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్లు పూర్తి చేసుకోవాల న్నారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అతి తక్కువగా ఇన్స్పైర్ అవార్డ్స్ నామినేషన్ల నమోదు చేయడం జరిగిందని, కావున పొడిగించిన సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి పాఠశాల ఎట్టి పరిస్థితుల్లోనూ నామినేషన్లను పూర్తి చేయవలసిన అవసరం ఉంటుందన్నారు. లేనట్లయితే విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నమోదు కాకపోవడానికి సంబంధిత కారణాన్ని తెలియజేయవలసి ఉంటుందని సూచించారు. ఇతర వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కే. గంగా కిషన్ ను సంప్రదించాలన్నారు.

## బోర్లం క్యాంప్ తాండలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్..

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**



బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంప్ తాండ గ్రామంలో ఈనెల 28, 29, 30, తేదీలలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు టోర్నీ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ దారావత్ రవి, సభ్యులు బాబు రమేష్ కిరణ్, పవనులు బుధవారం తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే జట్టు ఎంట్రీ ఫీజు గా రూ. 800 చెల్లించి ఈనెల 25వ తేదీ లోపు 77026 27567, 99085 50202 నెంబర్ల కు ఫోన్ చేసి జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని వారు సూచించారు. ఈ పోటీలు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయని అన్నారు. టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు రూ. 20వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10వేల నగదు తో పాటు ట్రోఫీని అందజేయనున్నట్లు వారు తెలిపారు. అనంతరం టోర్నమెంట్ కరపత్రాలను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## దోమల నివారణ మందు స్ప్రే..

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో సీతంపేట రోడ్డు నందు దోమల మందును గ్రామ పంచాయతీ కార్యదర్శి బి చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది స్ప్రే చేసినారు.



## జర్నలిస్టులపై కేసులంటే.. పత్రికా స్వచ్ఛను కాలరాయడమే

### టీఎస్ఎస్ డబ్ల్యూజేఏ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న....

**టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:**
జర్నలిస్టులపై అక్రమ కేసులు నమోదు చేయడం పత్రికా స్వేచ్ఛను కాలరాయడమేనని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని, అయితే రాష్ట్రం వచ్చిన తరువాత ప్రభుత్వాలు మీడియాపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చిన తరువాత జర్నలిస్టులకు అన్యాయం చేస్తోందని గంగన్న విమర్శించారు. ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావుపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (17-09-2025)M_times of varha main (13-2).qxd 9/17/2025 6:37 AM Page 9



## అధికారులతో తొలగించమంటారా..?

# మీరే తొలగించుకుంటారా?

- భువనగిరి ప్రధాన రహదారి కిరువైపులా మున్సిపల్ స్థలాల అక్రమ కబ్జాలు
- అనుమతులు లేకుండా భవనాలలో సెల్లార్ల నిర్మాణాలు
- పార్కింగ్ స్థలాలలో అద్దెకు దుకాణాలు?
- అద్దె చెల్లింపులేమో ప్రైవేట్ వ్యక్తులకు
- ఆక్రమణ మున్సిపల్ స్థలాలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పళ్ళ దుకాణాలు, పాన్ షాప్‌లో, గప్ చుప్ బండ్లు, చేపల వేంపుడు దుకాణాలు, కూరగాయల దుకాణాలు
- రోడ్ల పక్కనే వైన్ షాపులు, వ్యాపార సముదాయాల ముందు భారీ వాహనాల పార్కింగ్
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు?
- భువనగిరి మున్సిపల్ రోడ్లపై కాలినడక ప్రయాణం వైకుంఠధామాలకు ప్రయాణం





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

హైదరాబాద్ భాగ్య నగరానికి కూత పెట్టు దూరంలో ఉన్న 1952 లో ఏర్పడ్డ భువనగిరి మున్సిపాలిటీ పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచి నగరంగా మారుస్తానన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ పట్టణంలో ప్రమాదం జరిగిన స్థలాలను ఆయన అధికారులతో ఇటీవల పర్యటించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమై భువనగిరి పట్టణానికి ప్రమాదాల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై కులాంకుశంగా చర్చించి మాస్టర్ ప్లాన్ను సిద్ధం చేసుకున్నారు. కాగా భువనగిరి నియోజకవర్గ కేంద్రమైన భువనగిరి మున్సిపాలిటీ 1952 ఏర్పడిందని, అయితే గత 40 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహించిన తెలుగుదేశం,బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భువనగిరి పట్టణాన్ని అభివృద్ధి పరచడం పట్ల ఆశ్రద్ధ చూపడంతో అస్తవ్యస్తగా నిర్మాణాలు, రహదారులు, గుంతలమయమైన రోడ్లు, మున్సిపల్ అనుమతులు తీసుకొని నిర్మించాల్సిన సెల్లార్లలో అక్రమ వ్యాపార దుకాణాలు చోటు చేసుకోవడం తో, పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక గతంలో భువనగిరి పట్టణంగుండా హైదరాబాద్.. హనుమకొండ జాతీయ రహదారి ఉండేది, ఈరహదారినీ నేషనల్ హైవే అధికారులు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పట్టడం వెలుపలనుండి టుడే మేడం చెప్పడంతో, ప్రధాన రహదారిగా భువనగిరి పట్టణం రోడ్డు యధావిధిగా కొనసాగుతుంది. అయితే గత దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా ప్రాతి నిధ్యం వహించిన ఆయన గణనీయంగా అభివృద్ధి పరచక పోవడంతో ప్రధాన రహదారులకి రువైపులా మున్సిపల్ స్థలాలు కబ్జాల గురయ్యా ఈ రహదారికి ఇరువైపులా సంబంధిత అధికారులు అనుమతులు లేకుం డా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పండ్ల దుకాణాలు, అడుగు అడుగున రాజస్థాన్ మార్వాడీల గప్ చుప్ బండ్లు, వైన్ షాపుల ముందు చేపల వేపుడు దుకాణాలు, కూరగాయల,పండ్ల దుకాణాలు, పాన్ షాపులో విచ్చలవిడిగా ఏర్పడడంతో ట్రాఫిక్ పరిస్థితులు ఉత్పన్నమౌతున్నాయని అధికారులకు ఎన్నో ఫిర్యాదులు అందాయి. మున్సిపల్ అధికారులతో పాటు, సంబంధిత సిబ్బంది ఇదే రోడ్డున వారివారి వాహనాలలో ప్రయాణిస్తున్నప్పటికీ, రోడ్డు వెడల్పులో భాగంగా నూతనంగా నిర్మించబడ్డ దుకాణదారుల నుండి ట్రేడ్ లైసెన్సు, స్థలాల ఆస్సేస్ మెంట్ల, కొలతల పేరిట విచారణలు జరుగుతున్నారు. అయినా వారి దృష్టికి మున్సిపల్ స్థలాల అక్రమ కబ్జాలు దృష్టికి రాకపోవడం, గత రెండు రోజుల క్రితం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేపట్టిన ఆకస్మిక తనిఖీలలో వెలుగు చూసిన విషయాలపై స్పందించే వరకు, సంబంధిత పోలీస్, మున్సిపల్, ట్రాఫిక్ అధికారులలో చలనం రాకపోవడం ఆశ్చర్యకరం గా ఉందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. భువనగిరి పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా ఎవరైనా భవనంలో సెల్లార్లను నిర్మించాలంటే స్థలం కనీసం 800 నుండి 900 చదరపు గజాల స్థలం ఉంటేనే మున్సిపల్ అధికారులు అట్టి భువననిర్మాణానికి సెల్లార్ (పార్కింగ్) నిర్మాణం కోసం అనుమతులను మంజూరు చేస్తారు. కానీ ప్రధాన రోడ్డు ఇరువైపులా మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా నిర్మించిన అక్రమ సేలార్ లలో వాహనాల పార్కింగ్ చేయడం బదులు ప్రైవేట్ దుకాణాలకు అద్దెకివ్వ దంతో







రోడ్లపై కాలినడకన నడిచే ప్రయాణికులతో పాటు ద్విచక్ర వాహనాల చోదకులు తమ ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని నడవాల్సిన పరిస్థితులు ఉత్పన్నమౌతుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తు న్నారు. అంతేగాక రోడ్డుకు పక్కనే నిర్వహించబడుతున్న వైన్ షాప్ లో, భారీ షాపింగ్ మాల్స్‌ల ముందు వందలాది ద్విచక్ర వాహనాలు, పార్కింగ్ చేయడంతో, భయంకరమైన ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. ముఖ్యంగా, పాత బస్టాండ్, గంజ్ చౌరస్తా, వీరభద్ర షాపింగ్ మాల్, డిబిఆర్ షాపింగ్ మాల్స్, వినాయక చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్ కార్నర్ లోని శివ హోటల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, రిలయన్స్ షాపింగ్ మాల్ ముందు అన్ని రకాల ఆటోలు, భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలతో పార్కింగ్ చేయబడటంతో ఆ స్థలాలు ప్రమాదాల స్థలాలుగా గుర్తించబడ్డాయి, ట్రాఫిక్ పోలీసులు కనుచూపుమేరలో కనిపించకపోవడంతో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే అధికారులు కరువయ్యారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తపరిచారు. ఆర్టీసీ బస్సు ఎక్కేందుకు ప్రయత్నించిన ఎందరో ప్రయాణికులు ప్రమాదాల గురయ్యారు. అంతేగాక గత పక్షం రోజుల క్రితం జగదేవ్ పూర్ చౌరస్తాలో భారీ లోడర్ లారీ వ్యాపార సముదాయంలో దూసుకుపోయి నలుగురు వ్యక్తులు మృతి చెందినప్పటికీ ట్రాఫిక్ సిగ్నల్ ఆనుకొని ఉన్న నిర్వహించబడుతున్న వైన్ షాపు, లిక్కర్ మాల్‌ను ఎక్సైజ్ అధికారులు, పోలీ సులు ఆ షాప్‌ను మూయలేకపో యారని ఈ ప్రాంతాలని డెత్ జోన్ గా ప్రకటించి, హైదరాబాద్ చౌరస్తాలో ట్రాఫిక్ లైను ఏర్పాటు చేసి చేతులు కలుపుకున్నారు.. ఈ విపత్తుల పరిస్థితులలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇటీవల ప్రకటించిన హామీ మేరకు అంబేద్కర్ చౌరస్తా, ప్రిన్స్ చౌరస్తా, జగదేవపూర్ చౌరస్తాలను జంక్షన్లుగా నిర్మాణ పనులు చేపట్టేందుకు మిత్రులందరికీ, ఈ జంక్షన్ల నిర్మాణాలతో పట్టణం నగరంగా మారి భావితరాలకు గుర్తుండే విధంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోయే అవకాశం ఉందని పట్టణ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. 1961 ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన టౌన్ ప్లానింగ్ నక్షా ప్రకారం, మున్సిపల్ అధికారులు భవన నిర్మాణాలకు, ప్రధాన రోడ్డు ఇరువైపులా నిర్మించ తలపెట్టిన భవనాలు, వ్యాపార సముదాయాలకు మున్సిపల్ చట్టం ప్రకారము అనుమతోలిస్తే నేడు అస్తవ్య స్తంగా ప్రధాన రోడ్లు, మున్సిపాలిటీ పరిధిలో పుట్టగొడుగుల్ల వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు, సెల్లార్ల నిర్మాణాలు వెలిసేవి కావని పట్టణం ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం లో భువనగిరి ప్రధాన రోడ్డు ఇరువైపులా అనధికారికంగా మున్సిపల్ స్థలాలను కబ్జా చేసి వ్యాపారాలను కొనసాగిస్తున్న వారీ తో సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో అక్రమ వ్యాపారస్థులు తమకు తామే 18-09-2025 లోగా కబ్జా చేసిన స్థలాలలో వేసిన షాపులను తొలగించుకోకపోతే, సంబంధిత అధికారులు 19/08/2025 నాటి నుండి ఎటువంటి హెచ్చరికలు జారీ చేయకుండా తొలగించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జి రాజలింగం హెచ్చరించారు. ఈ మేరకు భువనగిరి పట్టణంలో రోడ్లకు ఇరువైపులా మున్సిపల్ స్థలాలను ఆక్రమించుకొని వ్యాపారం చేసుకోవడంతో వంద ఫీట్ల రోడ్డు 40 ఫీట్లుగా మరడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కావడమే గాక, ప్రమాదాలలో ఎందరో మృతి చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఈ మేరకు వ్యాపారస్తులందరితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో, యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కరరావు భువనగిరి రాచకొండ డిసిపి, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (ట్రాఫిక్) సంబంధిత అధికారులు సమావేశంలో పాల్గొన్నారని భువనగిరి మున్సిపల్ కమిషనర్ పత్రిక పట్టణంలో తెలిపారు.

## సస్పెన్షన్ రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బిచ్కుంద మండలం చెట్లూర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు స్వప్నను సస్పెన్షన్ నుండి వెంటనే విముక్తి చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే టోటలక్ష్మీకాంత్‌రావును సభా ముఖంగా కోరారు. ఈ మేరకు ఎస్‌జిటియు రాష్ట్ర కార్యదర్శి విజయ్‌పాటిల్ ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఎండీఎం ఏజెన్సీ చేసిన తప్పిదం కారణంగా స్వప్న అనవసరంగా సస్పెన్షన్‌కి గురయ్యారని, నిర్దోషి ఉపాధ్యాయురాలిని శిక్షించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. విజయ్‌పాటిల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ఎస్‌జిటియు కృషి చేస్తుంది. నిర్దోషులకు అన్యాయం జరగకుండా చూసే బాధ్యత ప్రభుత్వం వహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఎస్‌జిటియు మండల అధ్యక్షుడు షేక్ ఖయ్యుమ్, ప్రధాన కార్యదర్శి మందుల భాస్కర్‌తో పాటు పలువురు ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎండిఓకి వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలో గల పలు పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు 2023 మార్చి నుండి చేసిన అభివృద్ధి పనులు అప్పటి కలెక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో చాలావరకు వెంటనే పూర్తి చేయడం జరిగింది. కానీ బిల్లులు చెల్లింపు చేయడంలో2 సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ కూడా పూర్తిస్థాయిలో ఫైనల్ బిల్లులు చెల్లించలేదు.కావున పూర్తిగా పనులు చేసిన పాఠశాలల యొక్క బిల్లులు కమిటీల ఎకౌంట్లో కి వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి వినతి పత్రం సమర్పించనైనది. ఈ కార్యక్రమంలో తోటకూరి శ్రీనివాసరావు ,ఉదారపు నాగేశ్వరావు ,బి ప్రీతం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాలో పైసల జమ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మత్కేపల్లిలో మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్లు సంబంధించి బేస్మెంట్ అయినమొక్క భాగ్యమ్మ ,పగడాల ఉపేంద్రమ్మ ,గరుపాకుల వెంకటమ్మ, బండి నాగరాజు లబ్ధిదారులకు లక్ష రూపాయలు మంజూరు కావడం జరిగింది .4 కుటుంబాలకు4 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమ కావడం జరిగింది .లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము

## రైతులకు ఎరువుల సమస్య.. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ విమర్శలు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రైతులకు యూరియా, ఎరువుల సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్‌రాజు ఆరోపించారు. చింతకాని, కోమట్లగూడెం ప్రాంతీయ నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ పరిపాలనలో ఉన్న పది సంవత్సరాల కాలంలో ఎప్పుడూ ఎరువుల కోసం రైతులు కష్టాలు పడలేదు. కానీ, కాంగ్రెస్ వచ్చాక రైతులు ఎరువుల కోసం క్యూల్లో నిలబడే పరిస్థితి వచ్చింది. కేసీఆర్ ముందే ఈ పరిస్థితులు వస్తాయని హెచ్చరించినా రైతులు తొందరపడి మోసపోయారని ఇప్పుడు కోసపడుతున్నారని వ్యాఖ్యానించారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ అక్రమ కేసులు పెట్టడం, బెదిరింపులు, పార్టీ మార్పిడి రాజకీయాలు, విలేకరులపై ఒత్తిడి వంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని కమల్‌రాజు మండిపడ్డారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్, మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, మాజీ ఎంపీపీ రత్నాకర్, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు కన్నబోయిన కుటుంబరావు, మాజీ సర్పంచ్ సురేష్, మాజీ ఎంపీటీసీ భగవాన్, మాజీ సర్పంచ్ కొండలు, వంకాయలపాటి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సిలార్‌తో పాటు గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేముల మృతి పట్ల సంతాపం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు ఐఎన్టీయూసీ సభ్యులు వేముల నాగరాజు 35 సంవత్సరాలు అకాలమన్న పట్ల మండల కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ కమిటీలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచి, వారు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసినారు వేముల నాగరాజు పార్థీవదేవం పై మూడు రంగుల కండవును కప్పికాంగ్రెస్ నాయకులు నివాళులర్పించినారు వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసినారు చురుకైన కార్యకర్త ఆ కాలం మరణం చెందటం పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు అంబటి శాంతయ్య,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య తీవ్ర విచారాన్ని వ్యక్తపరిచినారు. ఈ సంతాపం తెలిసిన వారిలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మేడా రాంబాబు, కంభం సత్యనారాయణ, బైరు సైదులు, దుగ్యాలఉప్పలయ్య ,బల్లి ఉపేందర్ష, ఎస్ కే జానీ ,మేడ సురేష్ ,తుపాకుల శ్రీను , పద్మశాలి సంఘ నాయకులు ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, సభ్యులుతదితరులు పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిఏగా వివిఎస్ శాస్త్రి నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖ మంత్రి వ్యక్తిగత సహాయకుడిగా (పీ.ఏ) మండల పంచాయితీ అధికారిగా (ఎంపీఓ)గా విధులు నిర్వహిస్తున్న వి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి నియమితులయ్యారు,జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి ఆశలత ఆదేశాలు జారీ చేయడంతో డిప్యూటీ సీఎం కార్యాలయంలో శాస్త్రి విధుల్లో చేరారు. డిప్యూటీ సీఎం పిఏగా విధుల్లో చేరిన శాస్త్రికి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ఎంపీఓగా వివిఎస్ శాస్త్రిమండల ప్రజలకు విశేష సేవలు అందించి ప్రజల మన్నలను పొందారు.

## అక్రమంగా ఇసుక మట్టి తరలిస్తే కఠిన చర్యలు

**మైనింగ్,రెవిన్యూ శాఖల అనుమతులు తప్పనిసరి**

**బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో మైనింగ్, రెవిన్యూశాఖల అనుమతుల లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన, మట్టి రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరించారు,మైనింగ్ అనుమతి లేకుండా రవాణా చేయొద్దు మరియు సెలవు రోజుల్లో రాత్రి వేళల్లో మట్టిని తరలిస్తే జేసీబీలు,టిప్పర్లను సీజ్ చేసి మైనింగ్ శాఖకు అప్పగించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే మట్టి తరలిస్తున్న అక్రమార్కులపై గతంలో కేసులు నమోదు చేశామని, అయినా మళ్లీ మట్టి తరలిస్తే కఠిన చచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా సరే అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకన్న తెలిపారు.

## మైదం మహేశ్ కుటుబానికి కెటిఆర్ అండ

ములుగు : ములుగు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న మైదం మహేష్ ఐదు నెలలుగా వేతనం అందలేదని మనస్థాపంతో ఈ నెల మూడవ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు .కేటీఆర్ సమకూర్చిన ఐదు లక్షల రూపాయల విలువైన బాండ్లను మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మహేష్ భార్య, పిల్లలకు మాధవరావు పల్లెలోని వారి స్వగృహంలో అందజేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999